


కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

పరతత్వ కీర్తనములు





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజస్సంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ ఉమర్ అలీషా మహాకవి జీవిత సంగ్రహము

శ్రీ ఉమర్ అలీషా మహాకవిగారు పీఠికాపురమున క్రీ. శ. 1885వ సం॥లో జన్మించిరి. వీరి తండ్రిగారు మహర్షి మొహిమద్దీన్ భాషా గురువర్యులు. వీరి జనని చాన్బియాంబ.

వీరి తండ్రిగారు అరబ్బీ, పారశీక, సంస్కృతాంధ్ర పండితులు, ఆధ్యాత్మిక విద్యాపీఠాచార్యులు, ఆత్మవిద్యాపారంగతులు. వీరి కుటుంబము పూర్వము నుండియు భాషాపాండిత్యమునకు, ఆధ్యాత్మిక విద్యాసంపత్తికిని ప్రఖ్యాతిగాంచినది. శ్రీ కవిగారు చిన్ననాడే సంస్కృతాంధ్రములు విశేషముగా నభ్యసించిరి. తదుపరి అరబ్బీ పారశీ కాంగ్లభాషలు నేర్చిరి వీరు ఆంగ్లమున వ్రాయుట, మాట్లాడుట యెఱుంగుదురు; కాని ఆంగ్లపద్యకావ్యములందు ఎంతమాత్రము వీరికి ప్రవేశము లేదు. వీరు సహజ కవులు, వీరి 14వ వర్షమున తెనుగున ధారళముగా కవిత్వముం జెప్పిరి, వీరి 18వయేట "మణిమాల" యను నాటకము వ్రాసి అచ్చొత్తించిరి అది షేక్స్పియర్ మహాకవి నాటకమువలె నున్నదని అప్పటి పత్రికలు కొనియాడినవి వీరికనేకచోట్ల ఉద్యోగము లిచ్చెదమని ఆహ్వానించినను వాటి కంగీకరింపక భాషాసేవ దేశసేవం జేయుచు తమ జీవితమును గడిపిరి. వీరు 1934న సంవత్సరము డిశంబరు నెలలో అఖిలభారత శాసన సభకు సభ్యులైరి. ఆ పదవి వీరి మరణము వరకు నుండెను.

వీరికి International Academy of America వారు 1936 సంవత్సరమున Doctor of Literature బిరుద మొసగిరి. శ్రీ కవిగారు వంశపారంపర్యముగా వచ్చుచున్న ఆధ్యాత్మిక విద్యాపీఠమునకు ఆచార్యులై పదహారువేల జనమును శిష్యులుగా నొనర్చిరి.

వీరి యౌగిక జ్ఞానమును కొనియాడుచు జ్ఞానసభాసభ్యులు వీరికి బ్రహ్మర్షి బిరుద మొసంగిరి. వీరి సతీమణి అగ్బరు బీబిగారు. వీరితో ఢిల్లీ నగరమువెళ్ళి దీ. 5-4-36 తేదీని దివినలంకరించిరి. ఆ దినమున ఢిల్లీ శాసనసభ మూయబడెను. వీరు గతించినప్పుడు వీరికి అయిదుగురు కుమారులు, యిరువురు కుమార్తెలు, పెక్కురు పౌత్ర పౌత్రిక లుండిరి.

శ్రీ కవిగారి జీవిత చరిత్ర ప్రత్యేక పుస్తకముగా వ్రాయబడు చున్నది. వీరు రచించిన సూఫీ వేదాంత గ్రంథమందు వీరి జీవితము సంగ్రహముగా నిట్లు వ్రాసిరి.

స్వీయము

క॥ ఆమొహియద్దీన్ బాద్షా
నామ మహాయోగి కగ్రనందనుఁడను నా
నామహితాగమ హిత వి
ద్యామత "ఉమ్రాలిషా" మహాకవి సేనున్.

సీ॥ రచియించినాఁడ విభ్రాజితదివ్యప్ర
బంధముల్ పది కావ్య బంధములుగ
వ్రాసినాఁడను కల్పనాసక్త మతి పది
నాటకంబులను కర్నాటఫక్కి
కూర్చినాఁడను కళాకోవిదుల్ కొనియాడ
నవలలు పది నవ నవల లనఁగ
తెలిగించినాఁడ సుద్దీపితాఖండ పా
రసి కావ్యములు పది రసికులలర

తే॥ రసము పెంపార నవధానక్రమములందు
ఆశువులయందు పాటలయందు కవిత
చెప్పినాఁడ నుపన్యాస సీమలెక్కి
యవని "ఉమ్రాలిషాకవి" యనఁగ నేను.

ఉ॥ రాజులఁ జూచితిన్ సుకవిరాజుల నోర్చితిఁ బేరుమ్రోయ రా
రాజులఁ నోలగంబుల విరాజిపండిత సత్కవీంద్ర వి
భ్రాజిత మౌలపీబిరుద పట్టములందితి యూనివర్సిటిన్
దేజముమీఱ సభ్యుఁడయితిన్ మతబోధకుఁడై తిఁ గ్రమ్మఱన్

ఉ॥ వ్యాసములున్ విమర్శనలు భావకవిత్వరసైక చారు వి
న్యాసములున్ మతాంతరమహాపరివర్తన తత్త్వరూపకో
పాసనముల్ పురాణములు వ్రాసితి భారతభూమి నే నుప
న్యాసము లిచ్చుచున్ దిరిగినాఁడను "ఉమ్రలిషా" కవీంద్రుఁడన్

ఉ॥ వేలు రచించి విద్యలనుబెట్టి గడించితి పారితోషికా
ద్యాళిఁ వేయినూట పదియార్లను సింహతలాటముల్ మహా
భీలకసత్కళాకనక విశ్రుతముల్ జయభేరిమ్రోయ హిం
తాల వనీనటత్కవి తండము లేమిటి లెక్క మాకడన్.

సీ॥ సాధించితిని యోగసాధనంబులు హిమా
గమ మెక్కి మతిని చక్కాడియాడి;
బోధించితిని జ్ఞానసాధనక్రమములు
చెవినిల్లుగాఁ జేసి చెప్పి చెప్పి;
సవరించితిని పెద్దసారస్వతంబును
శబ్దశాస్త్రంబులు జదివిజదివి;
చూపించితిని రాజ్యలోపంబు లాంగ్ల ప్ర
భుత్వంబు ముంగర మోపిమోపి.

తే॥ ఇప్పుడప్పుడె నలుబదియేండ్లపైన
డాఁటిపోయెను వయసు నీనాఁటికైన
శాంతి గలుగదు నీ కళాధ్వాంతమందు
జీవితము తెన్ను సుడిబోవు నావబోలు.

మ॥ నను నీజ్ఞానమహాసభాసదులు నానందాన నర్థించి "ఆ
దిని మీపూర్వపితామహుల్ గురువులై దివ్యత్వమేపారఁగా
ఘనవిజ్ఞానకళాప్రవృష్టి ప్రజహృత్కాంతారముల్ నింపి రా
మని మీ రాకృతి బోధసేయఁదగు "ఉమ్రాలీష" భాషాగతిన్"

మ॥ అని నెయ్యంబునఁ గోరఁగా విని మహాహర్షంబు సంధిల్ల నౌ
నని యా జ్ఞానమహాసభాకథన మత్యంతంబు కష్టంబు మే
దిని సంసారనిమగ్న మానసులు నర్థింపంగ సాధ్యంబు గా
దని యున్నంత నెఱుంగ సేతునని నే నారంభమున్ జేసితిన్.

ఉ॥ భారతదేశ శాసనసభా సభికత్వపదంబుఁ జేర నేఁ
గోరఁగ జ్ఞాన సభ్యులు నకుంఠితదీక్ష జగంబు మెచ్చఁగా
భూరితప స్సమాధి తమ బుద్ధిని నిల్పి జయంబుఁ దెచ్చినా
రారయ జ్ఞానశక్తికి నజాండము కంపిలుచుండు జూచితే.

చ॥ కవిత నెఱుంగునట్టి పృథుకాలము వ్రాసితి పుస్తకంబు లా
కవిత నెఱింగి వ్రాయుటకు గంటము రాదు నుపన్యసించు నా
దినముల విద్యతోఁ గలసి తృప్తిఘటించెదు వాని నిప్పుడో
లవము నుపన్యసించకు లజ్జఘటించెదు నేమిచెప్పుదున్.

శా॥ ఢిల్లీ భారతశాసనైకసభ రూఢిన్ ప్రాతినిధ్యంబు సం
ధిల్లన్ జేరి మహత్తరోజ్జ్వలకళాధిత్యంబు రాజిల్ల వి
ద్వల్లోకంబున రాజకీయకలనావ్యాపార పారంగతం
బెల్లన్ వేట్కను నిర్వహించుచును నేసీగ్రంధమున్ * వ్రాసితిని

---

* సూఫీ వేదాంతదర్శము

ఉ. ఏను హిమాలయంబుపయి కెక్కి తపస్వులఁజూచి వారి వి
జ్ఞానములన్ గ్రహించి విజనంబగుచోట రచించినాఁడ వా
నా నవ కావ్యమార్గము లనంతముగా హృదయాంతరంగ వి
జ్ఞానము విశ్వరూపముగఁ గన్పడునట్లు దృశంబు మార్చుచున్.

శా. నాలోనున్నవి నేనుజూచినవి విజ్ఞానంబులై లోకమం
దాలోకింపఁగ రాని యీ యమరవిద్యాతత్వమర్మంబు లం
దేలోటున్ జనియింప దీశ్వర రహస్యైకైక మీమార్గ మే
మేలా దాచెదమంచుఁ జెప్పితిమి మీరర్థాత్ములై తేరఁగన్.

కం మా తాతాయు మా తండ్రియు
ఖ్యాతిని ఆ ఖైలలీ మహాగురువర వి
ద్యాతత్త్వము నేర్చిరి త
దీత్రితుల వివరింతు యోగరీతులు తెలియున్.

— అగ్బరాంబ —

శా. ఆ ఢిల్లీనగ రాంగ్ల శాసన సభాభ్యర్థిత్వ మర్థింపుఁ డం
చాడన్ నేను కృతార్థుఁడై జనిన నాకై వచ్చి పాత్రివంబులన్
వీడెన్ నాసతి అగ్బరాంబిక చలత్ విద్యుల్లతన్బోలె; యీ
నాఁడే నక్షులు "గౌరి"పై విడుచుచు న్వర్తింతు నిర్జీవినై.

ఉ. ఏను రచించినట్టి కృతు లెన్నిఁటినో వినె తల్లి; తండ్రి నా
నా నవనాటక ప్రకరణంబులు నాఁడగ జూచినారు; ఢి
ల్లీ నగ రాంగ్లభారతమహీధవ శాసనసభ్య సత్పదం
బానఁగ గాంచి "అగ్బ" రమరాలయమేగె వెలుగుచుక్కయై.

శా. ఎన్నో బాధలు బొందుచుండు మని న స్నిభూమివర్జించి యా
వున్నెంపుంగని అగ్బరేఁగె దివికిన్ బూర్ణేందు బిరజంబు వా
ర్థి న్నిద్రింపంగ బోయినట్లేఁక మహాంధీభూత మాలిన్య సం
ఛన్నాత్మస్మన్నినిషిద్ధజీవిత మభావం బెన్నినా ళ్లుండినిన్.

సీ. ఏమాట చెప్పిన నెదురాఁడగా లేదు
పరమసాధీత్వంబు వరలుకతన
ప్రాణాల నర్పించి పరిచర్యలను జేసె
పరమహర్షంబు ముందరను నిలుప
కలిమిలేములను నొక్కటిగాఁగ గణియించె
నిత్యకల్యాణంబు నెలకొనంగ
ఏవురు కొడుకుల నిద్దరు కూతుఁల
ననిశంబు దీవించు నాత్మశాంతి

తే. ప్రతిదినంబు చదువు ఖురాన్నమాజు
శౌచశీలాన నలువది వత్సరములు
ధరణి జీవించి స్వర్గాన కరిగె అగ్బ
రాంబ దివిజులు నీరాజనంబులిడఁగ.

చం పరమపవిత్ర యీ వెలది పండితురాలు నితాంత సత్యసం
భరిత రసాత్మక ప్రకృతి వడ్డికిబారెడు ప్రేమమూర్తి సుం
దర సముపాసితం బయిన ధర్మపదంబును సంతరించి యీ
శ్వరునెద నగ్బరాంబ కడు ప్రార్థనసేయుచు నెల్లవేళలన్.

శా. పల్లెన్ బుట్టిన ఢిల్లీలో బ్రిటిషుసామ్రాజ్యంబు పాలించు వా
రెల్లన్ వచ్చి సమాధిజేసిరి భవస్మృత్యున్ విచారించి యో
పుల్లాజ్ఞానన "అగ్బరాంబిక" భవత్పుణ్యంబు దేశాల రా
జిల్లున్ విచ్చిన కుంద బోలె వెస నే జీరాడుచున్నా నిటన్.

చం. హృదయము ముక్కలౌనటుల నేడ్చుచుఁ గన్నులనీరుకాల్వలై
చెదరఁగ నిన్నులోకములఁ జేరుటకంటె సమాధితోంటి పీ
సదనము జేరు మార్గము విచారణజేయుట లెస్సయైహి కా
స్పద విభవానుషంగభవబంధమువాసిన నిన్ను చూడఁగన్.

శ్రీ కవిగారు యిస్లాంమతస్థులు. వీరి మాతృభాష ఉర్దూ. ఆంధ్రభాష మాతృభాషగా కానివారు తెనుఁగున సరసకవిత్వముఁ జెప్పిన వారు ఈ కవిగారొక్కరే వీరు రచించిన మహాభారత కౌరవ రంగము నాటకమున——

"నాటకముల్ ప్రబంధము లనంతముగా రచించిన వాణీ కా
వ్యాటవి బావవీధుల విహార మొనర్చ జయధ్వజంబు వా
గ్వాటిని నిల్పినట్టి జనవిశ్రుతు ఉం రలీషా కవీంద్రుడున్...."
అని వ్రాసిరి.

శ్రీ ఉమర్ అలీషామహాకవి ఈ తత్వకీర్తనలందుకూడ అనేక గంభీర భావముల నొసంగిరి

"చంద్రుడెవరు చుక్కలెవరు
ఇంద్రెడెవరు ఈశుఁడెవరు
ఇంద్రియంబులు కట్టిచూచితె
యిన్ని తానై యుండలేద"

....

"రాయినైతే రప్పనైతే
కా... నైతే కసరునైతే
ఏ యుపాయముచేతనో నే
నా యనంతుని బట్టియుందు"

మున్నగు పెక్కు ఋషివాక్యము లీకీర్తనలందు చెప్పిరి. వీరు రచి యించిన "సూఫీవేదాంత" గ్రంథములో

మ. కనదుత్ పాదరసంబు తాత్త్వికుడు బంగారంబు గావించు న
ట్లనుమానాస్పదమై వినాసకరమై యల్లాడు జీవిందు బ్ర
హ్మనుగా మార్చెడు త్రోవజూపితి నిధిద్యాసంబు సంధించి మీ
కనులన్విప్పుడు శూన్యమందు హరి సంకాశంబు సంధిల్లెడున్

అవి చెప్పిరి.

బ్రహ్మఋషిసత్తములైన శ్రీ ఉమర్ అలీషామహాకవి జీవితమును చరిచి అనేక తత్వగ్రంథములను వ్రాసి అజ్ఞానాంధకారమున నల్లాడు జీవుని బబ్రహ్మనుగా మార్చెడు త్రోవజూపిరి.

వీరు రచించిన గ్రంథము లేబదివరకున్నవి. శ్రీ కవిగారు తమ శిష్యులకు దర్శనమిచ్చుటకై నరసాపురము (పశ్చిమగోదావరి జిల్లా) వెళ్ళి అచ్చట ది 23 జనవరి 1945వ నాటి సాయంత్రము 5 గంటలకు దివినలంకరించిరి. వీరి భౌతిక దేహమును పిఠాపురముం దెచ్చి 24వ తేదీ సాయంత్రము రైలుస్టేషనువద్దనున్న వారి యారామములో సమాధి చేసిరి,




"బ్రహ్మఋషి"

శ్రీ మొహియుద్దీన్ బాద్షా

శ్రీ చానిబియమాంబిక

క. జగమున ధర్మము నెలకొ
ల్పఁగ నీశ్వరుఁ డొక్క దివ్యవ్యక్తినిఁ బంపున్
యుగ యుగమున నాతఁడె యీ
సగుణాత్మకుఁడైన సారసాక్షుఁడు గంటె.



"బ్రహ్మఋషి" శ్రీ ఉమర్ ఆలీషా



“బ్రహ్మఋషి” శ్రీ హుస్సేన్‌షా

శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా పీఠాచార్య

పి ఠా పు ర ము



"బ్రహ్మఋషి"

శ్రీ మొహియుద్దీన్ బాద్షా

శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా పీఠాచార్య

పి ఠా పు ర ము

తత్త్వసందేశము

కం. అనఘుం డీశ్వరుఁ డొక్కం
డని ఏమహమద్ రసూ లజాండములోఁజా
టెను ఆ తేజమును సదా
మనమునఁ దర్కించి నేనమస్ఫులొనర్తున్.

పూజ

1

విరులు కరముల తెండొ
తరియింప మీహృదయ
సరసి లోపల త్రెంపి ॥వి॥

2

తెలిసియున్నదిస్వామి । పరమార్థమందిరము
పరఁగు జ్ఞానవుదీప । పంక్తితమమును బాప
కరుణారసము వెల్లి
విరియుచున్నదిభక్తి ॥విరు॥

3

తడవేల చీఁకటుల । పడరానికష్టాలఁ
బడిమాయ యనుకడలి । కడ తెరకున్నారు
చెడనట్టి యీకాంతి
పడవెక్కి దాఁటెదరు ॥విరు॥

4

చననేల పాపాల । మనరానిదుఃఖాల
గని కృంగి కృంగి మే । దిని బుట్టివ్యసనాల

మునింగిపోవుట చాల
తునింగిపోవుట మేల ॥విరు॥

5

స్వాగతంబిడి చేయి । చాచి రమ్మనుచుండె
ఆ గురుస్థానమున । కా కాంతి ధామమున
కేగి ఉంరలిషాతో
భాగధేయము గాంచి ॥విరు॥

ధ్యానము

1

అజ్ఞానపు తెరలో నా । హరి తోంచెను చూడు
జిజ్ఞాసను మబ్బున నెల । చెన్నారెను నేండు

2

కన్నీళ్లను దావాగ్ని । కణజాలము గలదు
ఖిన్నుల యెదరుధిరములో । కెరటంబులు గలవు

3

రాధానయ నాబ్జములకు । రవియుదయించినను
మాధవుండే యగపడు నిను । వీధులు వెలుంగంగను

4

శుక్తికలో ముత్యమ్ములు । శోభిల్లుచు నుండె
భక్తిని ఉమరలిషాకవి । భగవంతుండె నిండె

నివేదనము

1

ఏమియ్యంగలను । స్వామికి నేను
ఏమియ్యంగలను

ఈమహిమలో సార్వ । భౌముఁడవు నీవు
ఈమహిమలో వట్టి । నిఱుపేదను నేను ॥ఏ॥

2

నినుఁజేర మఱచి । మాయనువదల
కొనలేక వెఱచి
కనక కిరీటాలు । ఎనలేని భాగ్యాలు
గొన దోసిళ్ళను । బోయు నిను పదలుకొన్న ॥నేనే॥

3

పృధువసువులను । మాపై గురిసి
పృధివినిండఁ గను
శిధిలము కానట్టి । విధులెన్నొ కూర్చితివి
విధి: నీకర్పణ సేయ । కదముఁడ పతితుఁడనై ॥ఏ॥

4

జగములునీవె । సచరాచర
మగువసుధవీవె
అగపడని స్వర్గాలు । దిగువున్నలోకాలు
గగనవీధులు వీవె । తెగనీది కానీది ॥ఏ॥

5

ప్రణవరూపుఁడవు । సర్వమునీలో
నణఁచి యగపడవు
గుణములలోఁ బుట్టి । అణువులలో మెట్టి
తృణములు చేఁ బట్టి । మఱు లని చెప్పి ॥నేనే॥

6

ప్రతిదిన దినము । ఈదుఃఖము
బాధించు నెదను

బ్రతికినన్నాళ్ళు నీ । పదముల శిరముంచి
గతినీ వెయని రెండు । కన్నీళ్ళ కన్న ॥నేనే॥

7

నిను జూచు కొరకు । కన్నులుకాయ
లను గాచెనాకు
మనసుపై తెరఁదీసి । గసిన ఉమరలిషాను
గనిన తీరున గనుమా । ఖైలలిగురుదేవ ॥ఏ॥

తత్వం

1

వెఱ్ఱులై తిరిగెదరు జనులార
నిజమింత దెలియక వెఱ్ఱులై తిరిగెదరు జనులార
మట్టికిరువది యైదుకొమ్మలు
తొట్టిలారయతొమ్మిదున్నవి
నట్టి నట్టున తిరుగుపక్షి
తుట్టు మని పోతేను మిధ్య ॥వె॥

2

ఏడు కొండలఁచుట్టి కుండలి
పాడుచున్నది ప్రణవనాదము
తోడనే మనసనెడు చేటిక
యాడుచున్నది జీవనాటిక ॥వె॥

3

పంచకోశము లనుసరించి
పంచవాయువులను నటించి
పంచవిషయములను కలంచి
సంచరించెడు హంస నెఱుఁగక ॥వె॥

4

సుందరంబగు సరసులోపల
మందిరం బొక టున్నదదిగో
అందులోపల వెలుగు దీపము
ముందు నిలిచిన చక్రి నరయక ॥వె॥

5

ఒక్క చూపునఁ గాంచితేను
ఒక్క మాటను తెలిసి తేను
ఒక్క జ్యోతిని నిలిచి తేను
నిక్కముగ తను దెలియఁగలరు ॥వె॥

6

చంద్రుఁ డెవరు చుక్క లెవరు
ఇంద్రుఁ డెవరు ఈశుఁ డెవరు
ఇంద్రియంబులు కట్టిచూచితె
యిన్ని తానై యుండలేద ॥వె॥

7

బంతిచెట్టు పసరుదైనా
బంతిపువ్వు పసిమిదౌను
అంతె చూడు నరుఁడుగూడ
వింతగా హరి యగును నిజము ॥వె॥

8

నీటిచుక్క ముత్యమైతే
తేటియెంగిలి తేనెయైతే
నూటితప్పని గురుని మంత్రము
కోటిసూర్యుల కాంతికాద ॥వె॥

9

బురదలోపల పద్మమైతె
ఉఱుములోపల మెఱుపు మెఱసి తె
తరువులోపల నగ్నియుంచె
నరునిలో దేవుండు గలఁడు ॥వె॥

10

ఆకసంబున నల్లమబ్బు
తోకఁచుక్కను తళుకుబెళుకు
వేకువందున నెఱ్ఱకాంతి
మీకు సంసారంబు లంతె ॥వె॥

11

ఒకటిలో నొక సంఖ్యయున్నది
ఓకటిలేక సంఖ్య లేదు
ఒకటి పుట్టిన చోటు మనకు
ఊహ కూడా చొఱకయున్నది ॥వె॥

12

ఆదియందున నీవె యుంటి వ
నాదియందున నీవె గల వా
వేదభావము తెలిసితే నిః
ఖేదబ్రహ్మము తానెగాదా ॥వె॥

13

దీనిభావము తెలియవలసిన
పూని ఉం రాలీష కవివలె
జ్ఞాని శ్రీయా ఖైలలీగురు
స్వామి పాదము పట్టవలయును ॥వె॥

కలిసంహారము

1

రారేమి అక్కలారా
ద్వారాలు తీయరేలా
క్రూరుఁడాకలి కల్కికి
ప్రారంభమయ్యె
పోరు మిన్నులు ముట్టగ ॥రా॥

2

నిప్పులు గురిసె నభము
అప్పుల ముంచె జగము
విప్పి విప్పని బందాలు
తప్పించుకొనుచు
చప్పుచప్పున పరువెత్తి ॥రా॥

3

ఏళ్ళన్ని పొంగె నందు
ఊళ్ళన్ని మునిఁగె ముందు
బళ్ళ బాటలు కల్గు నా
కళ్లారఁ జూచి
వెళ్ళు వెళ్ళుఁడు బైటకు ॥రా॥

4

చీఁకట్లు దిశలు నిండె
వాకళ్ళ మంచు పండె
వేకువ యింక రాదేమో
ఆకాశవీధి
తోకచుక్కలు కన్నారా ॥రా॥

5

నాగళ్ల దున్నినట్టి
రాగాల మబ్బు మళ్ళ
దాఁగె చంద్రుఁడు మింటను
ఆ గంటలోనె
తూఁగి చుక్కలు రాలెను ॥తా॥

6

చదలేటి యంచపిండు
కదలేటి మబ్బుకొండ
కెదురు టెక్కలు ఉవ్వఁగ
రుధిరంబు గురిసె
నదులై లోకము ముంచంగ ॥రా॥

7

పాపేటి యేటియడుగు
జాపేటి నెలట వెలుఁగు
తేజి చూచిన చెంగలువ
గోరింటలోను
దూజి నింపెను నెత్తురులు ॥రా॥

8

పాతాళవీధి కేగి
లోతైన జలధి దాఁగి
భీతిఁ గలిగెడు లోకాల
కేతెంచి వచ్చె
దూత కర్తవ్యము లియ్యరె ॥రా॥

9

కలి కల్కి యుద్ధమంటె
తలకట్టు విప్పి కట్టె

కలికి కెంతటి రోషమొ
అల యాదిశక్తి
చలము గెలిచెను చూడఁగా ॥రా॥

10

ఈ కల్ప మంత మొందు
ఆ కల్కి రాజ్యమందు
శ్రీ కయి ఉం రలిషాకవి
కా ఖైలలీషుఁ
డీ కథార్థము చెప్పును ॥రా॥

గాలిపాట

1

నే నెవ్వరో మేన । తా నెవ్వరో తెలియబోదు
కానరాని కోన । లోనుండి యేనాడొ
ఈనాడు ఈ నర । జన్మమెత్తి
నే నని గర్వించి । యేదొ ఒక్కనాడు
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

2

రేయెల్ల వెన్నెల । గాయుచు చరమాద్రి
బోయి మోమును వాంచి । చందమామ
యే యూను అమెతో యెఱిగించెనో మనకు
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

3

పూలవాసన లెన్నొ । మోసి తెచ్చిన
చల్లఁగాలి యొడలు । పులకరింపజేసి

ఆలోచింపుచునుండు । నంతలో ఏ దిశకొ
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

4

కలిమి తానై వచ్చి । కలధౌతసౌధాల
నిలిపి యుయ్యాలలందు । నూపియూపి
కలగన్న చందాన । నిలయమౌ క్షణములో
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

5

వనములో పక్షులు । వసియించి యానంద
మున గూడి తమ తమ । పాటపాడి
దినము గ్రుంకంజూచి । దిగులొంది గూండ్లకు
చెప్పిపోవుట కవి । చెప్పి వచ్చినవా ॥నే॥

6

నీలమేఘములందు । నిలిచి వెన్నెలకన్న
మేలైన కాంతుల । మెఱసి మెఱసి
కాలగర్భములోన । పాలై యగపడకుండగ
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

7

అకలంకు డైనట్టి । ఆ ఖయిలలీ గురుని
ప్రకటించు మంత్రాల । పాడి పాడి
ఇక రాని యీకర్మ । ఉం రాలిషాకవికి
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

నిర్యాణగీతము

1

తుది మీ రేగతికిఁ బోదురో – మీరేగతికిఁబోదురో
తుది మీరేగతికిఁ బోయి

తత్వ సందేశము

మొదలు తెలియని యా యగోచర
పదము నిర్వాణంబు ననియెడు
సదనమునకో - శూన్యమునకో
కదలిపోయి చూడనుంటిరి
ఈ దృశ్యమంతా
వదలివేసి వెడలనుంటిరి
అది మహా యపవర్గమార్గము
ఇది ఇహాన నుపాధివర్గము
ఇది తొలంగిన లేదు మోక్షము
ఉదకమై వర్షించి నేలకు ॥తుది॥

2

ఇహము చూచి వదల నేరకు
ఇందున్న మోహా
మహిమ లేమొ పలుకఁబోవరు
మహా మహాభాగ్యములు దుఃఖ
సహితమైనను పూలవన మని
బహువిధంబుల పొగడి కర్మ
నుహారములలోఁ జిక్కి పాప
రహితమైన పదవి బాసితిరి
అందున్న జ్ఞాన
మహితమైన తెరవుపెడితిరి
దహన సంస్కారమున తనువు
తుహిన కణముగ నెగిరిపోవ
విహితులాపై రాను మీ రే
సహనా గర్భములోనొ గూలి ॥తుది॥

3

ఆకలంబులు కదులుచుండును
అందున్న జీవి
వ్యాకులంబును బొందుచుందును
మీకు వాసికి భేదమేమి
శోకమోహ భయావకాశము
లేకమే గడ దృశ్యమగు నీ
లోకమందలి యెల్లవారికి
ఆకులోపల ఆకు నేననుచు
అందున్న తన వి
వేకమందుశ నాత్మగలదనుచు
ఆ కశాలోకంబులో నా
లోకనంబును జేయఁగలిగెడు
మైకమున నీశ్వరునిఁ గాంతురు
లేకపోతే జారిపోయి ॥తుది॥

4

తనువు నేనని విడువనోపరు
నూరేండ్లు బ్రతికిన
తనకు తానై తెలియఁజాలరు
తానువు మీరే మనుము మీరే
కనులలోపల పాప మీరే
తను నెఱింగిన తత్వమందు
తనకు తానే తెలియుచుండ
తనువు వేరే బాయనేరదు
దృశ్యమున మీరు

గనిన మరణము మరణమేగాదు
వినుఁడు రజ్జువు సర్పమనుకొని
కనులు తెఱచియు భ్రాంతివిడచిన
గనిన నొక్కటి రెండుగాదు
తనువు జీవుల కల్లెఱుంగుఁడు ॥తుది॥

5

ఒక్క మాటలో నెఱుంగుడి
మీకున్న చోటు
ఒక్కసూటిలోన పొందుండి
ఇక్క దక్కడ వెలుఁగు జీవుం
డొక్కఁడే దేహమిది ప్రకృతి
నిక్కముగ ఛాయాస్వరూపము
లెక్క లేనిది దీని తీరును
దక్కి శ్రీ యాఖైలలీగురుని
పదకమలములకు
మ్రొక్కి ఉంరాలీషకవి గతిని
చుక్కలిలపై రావినను భువి
ప్రక్కలైనను మానకేనను
ముక్క తెలిసేదాక సాధన
చక్కగా గావింపకుండిన ॥తుది॥

హారతి

హారతి జయజయ హారతి
శ్రీ గురుదేవ ॥హా॥
గైకొనుము స్వామి

1

నీరాజనములు నీ । పేరు పేరునఁ గూర్చి
ఆరాధించుచు భక్తి । నర్పించు కర్పూర ॥హా॥

2

పరమభక్తులు జ్ఞాన । భరిత సాధ్వీమణులు
కరములు మోడ్చి యీ । విరి పళ్ళెరముననిచ్చు ॥హా॥

3

పరతత్వ తేజమున । వరములు నాకిచ్చి
యరయు మ[illegible]రలిషాను । నరసి నట్టుల నిదిగో ॥హా॥

నిరాశ

1

ఎవ్వరికి లోకమందు
ఎప్పటికి ఏమిగలదో
ఎవ్వరికి ఏమియెఱుక
ఎఱుకఁ జెప్పేవారు కలర -
ఎరుకఁ జెప్పేవారు కలర -
మరుఁగు విప్పేవారు కలర ॥ఎవ్వ॥

2

ఏమికర్మఁ జేసినాను
ఈశ్వరునిలో నున్న నేను
భూమిపైని బుట్టి మాయను
బురదలోను పొర్లిపోవ ॥ఎవ్వ॥

3

ఎందుకు ఈ నరునిజన్మ
ఎందుకు ఈ నరునికర్మ

మూలముకు ఏనటుక మున్నదో
ముప్పుగడిచే దాఁక నిజమా ॥ఎవ్వ॥

4

పూవు నైతె కొన్నినాళ్లు
తావి విఱిసి సొగసుమీఱి
భావ వీధుల సంచరించి
బట్టియుందును హరినిగాని ॥ఎవ్వ॥

5

రాయినైతే రప్పనైతే
కాయనైతే కసవునైతే
ఏమి వాయము చేతనో నే
నా యనంతుని బట్టియుందును ॥ఎవ్వ॥

6

మంచి చేసిన పనికిరాదు
మంచి వదలిన పనికిరాదు
మంచి చెడ్డల ఫలములను నా
సించకుండ నుండలేము ॥ఎవ్వ॥

7

పాలుపోసి పెంచుచున్న
వారె కీడు కోరవచ్చు
కాలమందె మేలు లేదు
మేలుజేసి యేడ్వనేల ॥ఎవ్వ॥

8

ఒరుల కపకృతి సేయకున్న
ఒరుల ధనములు ముట్టకున్న

నసలు బాధలు పెట్టుదురు పు
ష్కరుండు నలుని పెట్టినట్లు ॥ఎవ్వ॥

9

ఆకసమునం దిరుగుచున్న
లోకమునకు మిత్రులైన
రాక చంద్రుని సూర్యుని యా
రాహు కేతులు మ్రింగుచుంద్రు ॥ఎవ్వ॥

10

రాముండు రారాజై గాని
రావణునితో రట్టుదగిలి
భామను విడనాడి యెన్నో
బాములను బడి బ్రతుకవలసె ॥ఎవ్వ॥

11

నేను దేవుం డన్ననాండె
మానుసూరు* ని ఉరిసిదీసిరి
మేనులో దేవుండు లేండ
నేను దేవున కన్య మగుదునా ॥ఎవ్వ॥

12

స్వార్థ వాహులు అపుడే గమ్య
స్థానమునకుం జేరుచుండిరి
అర్థవాదమందు నేను ని
రర్థకముగ వెనుకం బడితిని ॥ఎవ్వ॥

13

కలిమి యెల్ల కాల ముండి
కాలమునకు పనికిరాదు

* అహం బ్రహ్మాస్మి అన్న ముస్లింయోగ మన్సూరు.

మీాఱఁగలేక సంసార ఘోర పారా
వార మీాదు దారి నేరక గాఢాంధ
కార మగు ప్రారబ్ధకర్మా
గారమున జడుఁడగుచు తొంబది
యాఱు చక్రము లున్న తనువను
ఈ రథంబును నడుపుచున్న ॥జీ॥

4

రేలని పగలని కాలచక్రములోని
కీలు తెలియలే కార్తి పాలై కల
కాలము విషయసౌఖ్యాలి నోలలాడి
యీా లోకమే నిజమం
చాలోచించి యెపుడో
కూలి యీా తిరుగలిని బోలెడు
కాలనిహతిన బూడిదై షుద
ధూళిధూసరములను గలిసి వి
శాల విశ్వము విడిచిపోయె ॥జీ॥

5

మాయయు ఆ ప్రతి ఛాయయు గల యుపా
దేయమైన యీా కాయమే యీా యవి
ద్యాయుత మగు దేహావరణ విశేష
మై యొప్పు: కూటస్థమై యున్న పరమాత్మ
కీ యుపాధియు నిందియంబులు
నీ రజస్సత్త్వాది గుణములు
నే యవస్థల నంట కిది జల
తోయజంబుల తీరు దనరు ॥జీ॥

6

అణురూపమున మారి జనని గర్భమున జేరి
జనన మొంది బాలేందు బింబాకృతి
దినదినము పెఱిగి జీవన నాట్యరంగమున
జని కాలుమోపి నర్తనము జేయుచు స్వీయ
ఘన మహాచరితంబు బాడుచు
వినుచు నీ మూన్నాళ్ళ బ్రతుకును
గనుచు నిది తనదనుచు తుది కల
గను విధంబున విడిచి నడిచే ॥జీ॥

7

ఈ కర్మవాంఛల చీకాకుపడి చాల
శోక మోహ భయైకమౌ నూహల
ఆకాశమునకు భూలోకంబునకు బ్రాళ్ళ
తో కట్టి యూగంగ బ్రాకిబ్రాకి యెపుడో
ఈ కళేబర మిచట విడచియు
నాకమున కేకాకియై యా
భీకరములగు పథములను బడి
పోక మును పే తెలిసికొనుటకు ॥జీ॥

8

ఆరాఱు తత్వాల మీఱీన యోంకారా
కారమైన యాకారమె జీవుడు
ఆరూఢి సుషుమ్నాదారి నివ్వెరిముల్లు
తీను మెఱయుచు హరిని జేయు ధారణయందు
ఆ రహస్యము తెలిసి ఉమ
రాలిషాకవి పలెను సాధకు

దాచి తేచి వివాద మణచియు
నూఁకొను నానందమందుచు ॥జీ॥

• • •

(శ్రీవాణీశా అనువరుస)

1

ఓ కారుణ్యా గణ్యా శరణ్యా
ప్రపుణ్య ॥శ్రీకా॥
లోకవందిత హిత । శ్రీకరా శ్రిత
లోకపాలకా మమ్ము కా । పాడుమికా భయవారకా ॥ఓ॥

2

పాప తాపములుడుప । నాపదలను బాప
రూపమెత్తువాఁడా । దీపించు ప్రోడా
కాపాడు ఱేఁడా । మాపాలి ఱేఁడా

3

సూర్యచంద్రుల వల్ల । శోభిల్లెడి వెల్ల
కార్యములకు నీవై । శ్వర్యముల తావై
ఆర్య గుణనిధివై । ఉగ్రమాలిష నుతివై

అన్వేషణము

1

ఎఱుఁగుట యెట్టులో
హరి నెఱుఁగుట యెట్టులో
తెఱ విడె యని మఱుగా
నెరసై మెరపై యురులను బాపెను హరి ॥నెఱు॥

2

దురిత భవంబులు । దురిమియు హాయా
వరణ మెల్ల ద్రోసి నీ । చరణాబ్జ
యుగంబుల మోసి
శిరిమిడి జోహారులు జేసి
అఱువది నాలుగు విద్యలు వచ్చిన
తఱగని రాజ్యములెన్నో యున్న
తెఱకావల నున్న నిన్ను జూడన్
తరమాయని యఱచెద రహహా ॥యెరు॥

3

చిల్లర పూజలు సేయు నా
యుల్ల మొల్లదేమో దేవా రా
జిల్లెదీవు జగమీావయై
యెల్లలోకములను బ్రోవ
తల్లివగచు తండ్రివగచు
కంటికి ఱెప్పవోలె
నెల్లవేళ నెంతో చల్లంగఁబ్రోచెదు
వెల్లడవక పసిపిల్లలట్లు మమ్ము
జూచె దైనను ॥ఎరు॥

4

జపములు తపములు నుపవాసంబులు
అపరిమితముగా సలిపి ని
ష్కపటంబుగ నిన్నెద నిలిపి
యెపుడును లక్ష్యార్థము కలిపి
విపుల భవమ్మహనీయ మహాకృతి
విపరీతితోన్నతి విశ్వమయంబును

నెపమున సచరాచరములలో నీ
కృపకయి దోసిలి నొగ్గుచు వేడిని ॥ఎరు॥

5

ఆపద లందున నడ్డై చేయిడి
లేపువాడ నీవె సి
రూ పిది యని తెలిసెడు తావే
తోపదు నీ వీధర లేవే
తాపత్రయములఁ బడి చెడిపోయే
కాపురుషావళి నైనను గాచెడి
భూపతి వని పొగడెద రందరు
పాపహరణ పరమపురుషుని ॥ఎరు॥

6

ఎందఱినో కనుఁగొంటి, నా
ముందుడారిఁ గోరిస్వామి, వా
రంద రేమా పచియించి నా
రందు గానఁబడ వదేమి
ఇందు గలవ అందు లేవ
అందరు నీవకావ
సందియంబు లాత్మన్
జెందక నిన్నెగలోనఁ జూచి యా
నంద మొందు ఉమ్మరాలిషా వలె ॥ఎరు॥

• • •

(ఏ క తా ళ ము)

మానవ జీవిత మే తీరు మారునో
గానరా నెవ్వారికి

ఆనంద మెప్పుడు । అతిశయముల మీరు
ఏనాఁడె వడిపోవును ॥మాన॥
ఆనాఁడు దుఃఖాల మేఘాలు వర్షించు
మానస మను బీళ్లు । మునిగి నీరయిపోవు ॥మాన॥
ఏలాటి చిత్రాలు । కాలిగర్భమునందు
గ్రాలి రానున్నవో - ॥మాన॥
ఫాల ఫలకమందు వ్రాలు జరిగి తీరు
ఏలాటి యత్నారు నేలపాలై పోవు ॥మాన॥
తెలివితేటలు నున్న కలిమి పోయెడునాఁడు
గవ్వకు మారవుగా।గుడ్డిగవ్వకు మారవుగా ॥మాన॥
ఖుఁ డని యనిపించు తులువా యని తిట్టించు
ఇలువెళ్ళఁగొట్టించు । కలవంటి దీబ్రతుకు ॥మాన॥

• • •

ఇవిగో పూవులు స్వామి
ఇవిగో లాజలు స్వామి
ఇవిగో పూజలు స్వామి
ఇవి గైకోన వదేమి
నా సామి
నా లేమి
నే నేమి
ఈయగలను-నీకు
ఇయ్యగా గలను-
మనసు నే
వేలు భక్తులు నీకు
వేలు పూజలు నీకు

వేలు మ్రొక్కులు నీకు
నీలోన నే నొక్క
నెరసూ నైన కాను.

వచ్చి వచ్చేదాక

1

వచ్చి వచ్చేదాక
వచ్చి వాయొత్తి పిలిచావు
వచ్చి వాకొట్టి వేపావు
వచ్చి వాపోయి తిరిగావు
వస్తే చూపిందేమి
వస్తే చెప్పిందేమి
ఒక్క మాటలో దైన
ఊసు చెప్పావ
ఒక పాటలో దైన
మరుగు విప్పావ.

2

వెలగొన్న ముత్యాలు
తలఁబ్రాలు బోసితే
అలకా పురాలన్ని
ఆగపర్తు నన్నావు
ఊర్ధ్వ లోకాలన్ని
వెలిబుత్తు నన్నావు

3

పాడేటి యేటిలో
పారాణి ఆగపడితె

ఆ రూప మెవరిదో
అడిగి చెప్పావ; మాకా
అడుగు చూపావ; మా
నుడును విన్నావ.

4

గంగ పొంగేచోట
సింగారు ఆ తల్లి
నింగి మెఱసేలాగ
తొంగి చూచాను-
ఆ చూచే-
త్రోవ చెప్పావ- ఆ
త్రేవ తొక్కావ-

5

ఆ వెండి కొండపై
ఆ స్వర్గ మగపడితె
దేవతా కళశాల
తే నిచ్చినావ! ఆ
దేవతా గానాల
విన నిచ్చినావ, స్వామి!

6

ఆ పర్వతాలలో
ఆ పరంజ్యోతిలో
రూపించు నీ రూపు
చూపవచ్చావ-అది
చూడ నిచ్చావ-ఆ సొంత
మది- చూడ నిచ్చావ.

7

మంచు కొండలెక్కి
నించోని చూచి పా
వంచాల పాతాళమునకు
పోయావు; మా
కధలె విడిచావు.

8

బాట పొడవున వన
స్పతులు వస్తూవుంటె
మాటలాడే విధము
మాకు చెప్పావ-మా
మనసు నిలిపావ.

9

చీకట్ల చదలేటి
వాకళ్ళ తలుపులు
నాకవాసులు తీసి
మా కేసి చూచితె.
ఆ కబురు
మాకు చెప్పావ-మా
మాట తలచావ.
ఆ చిత్ర చిత్రాలు
ఆ చెంచు గూడాలు
ఆ చాటు మాటులు
చూడ నిచ్చావ-
అడగ నిచ్చావ.

11

రాగాల వీథుల్లో
నాగ స్వరాలలో
మూగవాళ్ళగ పెట్టి
లాగి వేశావే-మ
మ్మాగ నిచ్చావే- నిమిష
మాగ నిచ్చావే-

12

కురుపాండు యుద్ధాల
క్రొన్నెత్తు టేరుల
చెరువులను నిర్మించి
చెప్పి గీతాలూ-ఆడి
తప్పి పోయావు-

13

కదలి కెరటాలెక్కి-
సుడులలో పడవైచి
నడిదారి హరిచేరి
అర్థించినాము నిన్ను
దర్శించినాము.

14

ఈ జీవ యాత్రలో
నే జేయు యాత్రల
పూజించు నా స్వామి
ఆలీషా పొమ్మన్నరాడా.

• • •

1

నిను గనుగొన నా మనము తపించె నన్
గనుగొన వపార కరుణా భరణా ॥నిను॥

2

అన్నియు నీవని అర్పణ జేసితి
నన్నెడ బాయుట న్యాయమాస్వామి ॥నిను॥

3

నీలో నే నొక నెరసును కానో
ఆలోచింపుము ఐక్యముజెంద ॥నిను॥

4

నావా రెవ్వరు నీవేకావా
ఆవలగల నాతావే నీవని ॥నిను॥

5

హృదయము వీణాకృతి కృతిపాడుచు
అదె నినుబిలుచు నుంరాలీషావలె ॥నిను॥

తొట్టి పాట

1

శ్రీమీర వరము లిడఁగా
భక్తులదె ముకుళితాంజలి వేడఁగా
ఆ మహాస్వామి కలికి
అవతార మెత్త సంకల్పించెను ॥శ్రీ॥

2

స్వర్గీయ దివిజకోటి
నిర్గమన విధము లేర్పడఁజెప్పెను;
భర్గు లింద్రాదు లపుడు
అర్గి రాయాదేశ రారాజులై ॥శ్రీ॥

3

కల్ప వృక్షపు పంక్తులు
కనక కామధేనుల మందలు
వేల్ప వైజ్ఞానికులుగా
రేకెత్తి దిశలకై । సాయించిరి ॥శ్రీ॥

4

అమృత వాహిని కురియగా
సమకట్టే మెరపుమెరసిన తీరుగా
తమసులిల దిగజాఱెను
విమల వాఃపూరముల్ విరజిమ్మెను ॥శ్రీ॥

5

గగనాల ఘంట మ్రోగే
నిగమాల నుడులుమార్మ్రోయించెను
యుగయుగాంతర సంధిగాఁ
దగుననుచు ప్రజలు నాకర్ణించిరీ ॥శ్రీ॥

6

ఆకాస యానములను
అంబుధుల గర్భాల భేదించియు
రాకాశశాంకుఁ డనఁగా
లోకాన బాలుఁడై జన్మించెను ॥శ్రీ॥

7

ఈబిడ్డ డై వాత్ముకుండు
ఈబుడుత లోకాలనేలు ప్రభుండు
ఈబాల శశిబింబమా
మాపాలి పెన్నిధిగ రూపించెను ॥శ్రీ॥

8

సూర్యచంద్రులు నేత్రముల్ ....
ఫాలంబు రుజ్మండలము చూడంగా
శౌర్యంబు సొంపారంగా
నవ్వువెన్నెల నవ్వి నవ్వించెను ॥శ్రీ॥

9

దృష్టిపేటికి తగులును
దుష్టసంహార కరుండుగం బుట్టెను
అష్టకాంతల తోడను
ఆవిర్భవించె హరి అవతారమై ॥శ్రీ॥

10

నాదాతి బిందాతియూ
కళాతి ప్రణవాతి ఆదిత్యలూ
అదిఫాలదరీలు
నాగకన్యలు లాలియని పాడిరి ॥శ్రీ॥

11

ఈరేడులోకములకు
ఈరేడు సిరులు గురియును నేటికా
ఆరామలెల్ల తోడై
గారాబుపట్టి తొట్టెని బెట్టిరి ॥శ్రీ॥

12

జయహారతుల నిచ్చియు
పళ్యాల ఫలహారములు పంచుచూ
నయగాన కళలు చెలంగా
హైహయులుపాడి ఆభివర్ణించిరి ॥శ్రీ॥

13

పాడిపంటలు పండునింకా
పాలేరు లేరులై ఏపారగా
తోడునీదై ధర్మము
కాపాడు మాకొతం డాదర్శమై ॥శ్రీ॥

14

నిత్యకళ్యాణ మింటా
పచ్చతోరణలు వ్రేలుచు నుండంగా
సత్యదేవత లెల్లరు
ఆశీర్వదింపగా నిదెవచ్చిరి ॥శ్రీ॥

15

ముత్యాల ముగ్గుబుట్టి
రంగవల్లికల వేడుక నింపుచు
నృత్యాలుసేయు చెలులు
వినుతించు కృతులు సత్కృతులారగా ॥శ్రీ॥

16

బ్రహ్మాండ మనెడు తొట్టి
వేదాలు పగ్గాలుగా కట్టిసి
బ్రహ్మాది దేవతలను
పట్టి ఊపిరి. ని గికంపింపగా ॥శ్రీ॥

17

పవనుండు వీవఁ బొడఁగె
అగ్ని ముకుళితహస్తుఁడై యుండఁగా
సవనాలు పూలు సురిసె
వసువు లందఱువచ్చి పూజించిరీ ॥శ్రీ॥

18

మంగళంబులు మ్రోయఁగా
తూర్యముల్ కైవారములు సేయఁగా
రంగారు నీపర్వము
ఉంరాలిషాకవి వినుతించెను ॥శ్రీ॥

సురటిరాగము ఆదితాళము

కోరివినుమ తత్త్వచరితము జేరి
నిజధర్మమిది మదిని మీరి
పారమార్థిక చ్యుతుఁడుశరీరి
మాయతోఁ బ్రపంచము జేరి
సారహీన సంస్కృతిలోన జారి
ప్రకృతిలోఁబడి వైరి
వారములకుఁ జిక్కి నరుఁడై
దారపుత్రులో యనుచు మూర్ఖుఁడై వారి
హితమరయుచు పరము కరిగెడు
దారేమి నారయక యవిద్యను ॥కోరి॥

ఇది ఆధ్యాత్మరామాయణములో "చేరి వినవె శౌరిచరితము గౌరి" అనువరుస

2

మట్టి వంటి తనువు
స్థిరమని
పట్టి ప్రేమ విడవు – దీని
గుట్టు తెలియతేవు – దేహము
పట్టిరోగముల నెలవు – ఇది
వట్టిమెఱవు రీతి దోచిపోవును
ఇట్టిమాయగుచు నొక్కత్రుటియే
పట్టదు నిక్కము నిజరూప మెఱుగలే
నట్టినరుఁ డధోగతిని బడి వి
రాట్టయిన యాత్మను వివిధగతి
గిట్ట భవసముద్రమున నిడి
మట్టయిచని తిరిగి మర్త్యుఁడై
పుట్టును యథాస్థితి నింద్రియముల
తట్టు జేరుతన్ను తానెవండను యోగదీక్ష
నెట్టు యార్థిక విషయవిరతి
మెట్టి స్వప్రకాశ భ్రష్టుఁడౌ తుద
ముట్టన్ జనఁడు జీవుడ హరియయి ॥కోరి॥

3

కాల వశముచేత, కర్మ
కలాప భీతచేతనుఁడవై,
తేలలేక, పాతకాంబుధి
గూలిపోయితివి, ప్రేతవై
తేలి తొంటి జన్మములను గని,
బేలవై విచారపడి కడచి, యీ
లీల నిజపదసము జని గురునిగని

కీలెఱింగి చూపుదెలిసి గుణ మి
ధ్యాలాలసత్వ మణఁచిశమదమ
శీలాన్వితుఁడ వగదు, వందే
ఫాలాగ్రంబున వేణునాద
మాలాపనంబు సేయు చక్రి, య
నాలోచిత మనస్క లీలహాస్యము
ఆలోకనే సేయ రిదె తపసు
మాలికలను ద్రిప్పుకొనిన మనసు
మాలిన్య మరుగ దెప్పుడిదె తెలుపు ॥కో॥

4

మంద బుద్ధిగాక
ఇంద్రియ
బంధములను జొఱక
మోహా
స్పందితుఁడు నగుచు చెడక
డిందివిషయ విహ్వలుఁడు గాక
అందరాని యమనస్కపదము మొద
లంది తృప్తిబొంది తానుతానై
యొందునందు నొక్కరీతి వెలిఁగి బ్రహ్మా
నంద పదవిగని చిత్ప్రకాశుఁ డ వి
నిందాత్మకుఁడు పూర్ణుఁ డగుణుఁడు
వందితుండు నిగమనుతుండు స
నందానేక ఋషుల పోలిక
నంది జడత బాసియుండు న
మంద దివ్యసుఖము జెందు జన్మల
నందఁబోఁడు యథేచ్ఛగాఁ దిరుగు

సందియంబు లేదు ముక్తి విధమిల
కుందకను కృతార్థుఁడవై చనుము ॥కో॥

5

ఆదియందు నీవు
 ఆయ
నాది యందు నీవె
యిటుపై
యాదిమధ్య లయుఁడు నీవె.
నాదమై యనంత మహిమా
పాదుడై తనువు గలిగిన పోయిన
బాధితుండు గాక శిధిలఘోరప్ర
మాదపూ యవస్థ లుడిగి జ్ఞానో
పాధికుఁడ వగుచు స్వప్రకాశమతి
మోదావహము నైన తన్మయ
సాధకమున నగుపడెదు వద
చ్ఛేదంబైన ప్రతిపదార్థము
భేదబుద్ధి తానుగాగ వి
వాదమణఁచి యంతరాత్మ "సోహం"
పాదద్వయము జపముసేయ కృత
సాధకుండు జ్ఞానమూర్తి యెచ్చట
పాదముంచు నచ్చట స్వారాజ్యమగు ॥కో॥

6

పంచభూత మయుఁడు
 రక్షిస్తుఁ
డంచు తెలియు నరుఁడు
 తానెవె

యంచు చెప్పగలండు
తనుతాఁ
గాంచి యేమిటియు నతఁడు వీ
క్షించు నీ మహా యజాండ ఖాండము
మంచుబిందువో యన పరి
కించు. సమంచితమగు చరాచరము లెద న
ర్థించి, మేఘములలోన మెఱసి వ
ర్షించి, నదీసలిలమై పర
తెంచి, కుసుమ సౌరభముల
బొంచి, ఉందు కోటిలోపలన
టుంచి, రవిపై రవికంపెను
మించి, మొక్కలణుమై భువి కవత
రించి, కోకిలంబునయి వనముల ధ్వ
నించి, పాటపాడి తానె సకల మ
టంచు, నెంచు విశ్వరూపముగ ॥కో॥

7

ఈ రహస్య మిందు
దెలిసిన
వారె యోగు లందు
మెఖ్యులు
ధీరు లిందు నందు
తెలుపఁగ
గోరుచుందు రందందు
ఈ
దారి నెనసి నితరులు తరింపఁగను సొం
పారఁ దలఁచి దివ్యేదివ్యేను ముట్టి

దారుణమైన తమ సుప్రకాశమైన
తీరున పవిత్రుడు హరి ప్రణవా
కారుఁడైన ఆ ఖైలలీగురుం
డి రాదాంత మంత ఉమర
లీషాకవి కొనంగె భక్తై
కారంభ విదూరులకును సం
సారాగ్ని నిమగ్నులకుఁ దెలియు
నేర దిది, యమేయ దివ్య
స్ఫారం బైన సువి
చార మతీంద్రియోరుసం
స్కార చారువేదాంత తత్వార్థవి
ద్యారాజ పదము బొందు మట ॥కోరి॥

ప్రార్థన

గీ. జ్ఞాన మజ్ఞానములమధ్య ‣ గ్రాలునన్ను
అన్న పానాలకై యంగ ‣ లార్చు నన్ను
బహుళ తాపత్రయంబులఁ ‣ బడయునన్ను
దుఃఖ చితికిం ధనంబునై ‣ దొరలు నన్ను
ఎటులఁ గాచెదవో నీలోన ‣ నెటులఁ జేర్చి
కొందువో దేవ నేను నీ ‣ యందె భార
మాని యర్థించుచుందు రే ‣ యం బగల్లు
నిన్నె వీక్షించుచుందునే ‣ తెన్నుకన్ను
మలిపి చూచిన నీరూపె ‣ తెలియుచుండు
నిలిచి కాంచిన నీ కాంతి ‣ వెలుఁగుచుండు
పిలిచిచూచిన నీ పేరె ‣ పలుకుచుండు
నీవె సకలంబు నీయందె ‣ నేను గలను.

వెడలఁజాలని పాతాళ • వీథులందు
చేరనేరని యాకాశ • సీమలందు
ప్రాకనోవని జలధిగ • ర్భములయందు
నీవె యున్నావు నాయందు • నీవు లేవె.

....


సాంధ్యరాగంబులందును • షస్సులందు
కిసలయంబుల నెత్తుని ప్రసవములను
సానువులఁ బాఱెడు నదీ • సలిలమందు
తరచు నాగుండెలోని ర • క్తమును పిండి
పూత పూసితి వా లేద • పుడమి నన్ను
బెట్టు కష్టాల నే లెక్కఁ • బెట్టునెడల
ఏది విశ్రాంతి నీ ధ్యాన • మే సమాధి
ఏది యవధి నీ పూజె య • భీష్టసిద్ధి
వేరు గత్యంతరము లేదు • వెదుకరాదు—

....

శాంతి గీతాలు పాడు శ • కుంతలములు
ప్రకృతి సతి రిక్కలను తలఁ • బ్రాలు జల్లు
నగములాగిలేచి నీ మహోన • న్నతికి మ్రొక్కు
ఎల్లలోకాలు నీ యిందు • లేను నీదు
పాదసేవకు నైనను • పనికి రానె.

....

నెఱచి కాపాడుమనుట క • క్కఱకురానె
చూడుమీ నన్ననుటకు నో • చుకొన లేదె
రమ్ము నాలో వసింపు మా • లస్యమేల
రమ్ము నా యెట్టయెదుట కూ • ర్చుమ్ము లేల
చే పనునది లేనేలేదు • లేదు తండ్రి.



శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా పీఠము
పూజా మందిరము
పి ఠా పు ర ము

పీ ఠి క

పరమ తత్వార్థ ప్రతిపాదకంబును నిహపర తారకంబును నానాకలుషా పహారంబును నగు నీ వేదాంత "పరతత్వ కీర్తనములు" పీఠికాపుర వాసులును మజ్జనకులు వివిధ భాషావిదులును విజ్ఞానయోగ సాధనమంత్రాది విద్యావేత్తలునగు శ్రీశ్రీమొహియద్దీన్ బాద్షాగురువర్యులచే రచింపఁబడినవి. ఇందనేక తత్వజ్ఞాన రహస్యము లధ్యాత్మిక కళాకోవిదులు తెలియవలసినవి గలవు.

ఇది పదకవిత్వము-పదకవిత్వము లాక్షణికులు కవిత్వ లక్షణమునఁ జేర్చుకొనలేదు. ఇందుదాత్త అనుదాత్త స్వరములారోహణా వరోహణము లచే హ్రస్వములు దీర్ఘములు దీర్ఘములు హ్రస్వములై వికృతాకృతిఁ గలిగియుండును. అయినను రాగము మేళవించుటచే శ్రవణశ్రావ్య మాపాదించుచున్నది 'రసాత్మకం కావ్య' మనునదియు లాక్షణిక మతమైనను చందోబద్ధమగు కవిత్వముసకే వర్తించు ననుచున్నారు,

ఇవి నే నందందు సవరించితిని. కాని వ్యాకరణాదిచందోదోషములు నివారింపఁబడ లేదు. ఇవి భావప్రధానములు వేదాంతవిదులకే గాని తదితరులకు దురవగాహనములై యుండును.

వేదాంతమునకుఁ బరమావధి సమాధి సమాధిస్థితినిఁ బడసినసాధనికు దృష్టి ప్రపంచమును పరబ్రహ్మముగనో నల్లపూసగనో చూడఁగలడు. కాని యది యనుభవైక వేద్యము గావునవ్రాసి యక్షరములలోఁ జూపింప సాధ్యముగాదు. కావున భక్తులు అక్షర సాంకేతికమైన విద్యను లెక్కింపక ఆత్మ విద్యనే ప్రధానముగాఁ బెట్టుకొని వారికేది యగుపడునో అదే అ రీతినే అయాచితముగా పాడ నారంభించెదరు. అవి యొకప్పుడు వ్యాకరణబద్ధమైన స్వచ్ఛమైన భాషకాకపోవచ్చును. కాని అందెన్నియో నేర్చుకొనవలసిన రత్నసదృశములైన భావవైరళ్యములుండును. అట్టివీ పరతత్వ కీర్తనములు చదివినవారి కెఱుకపడకపోవు. ఇవి మా తత్వగ్రంథమాలకు రెండవకుసుమం

ఈ పరతత్వ కీర్తనములు రచించిన శ్రీ మొహియుద్దీన్‌బాద్షాగారు 96 ఏండ్లు అవిచ్ఛిన్నమగు దివ్యజీవనము గడిపి స్వస్థానమున క్రీస్తుశకము ది 10-21-1928 సం॥ తేదీని తమ భౌతికకాయమును చాలించి దివి నలంకరించిరి.

వీరి వంశము బ్రహ్మవిద్య కానుపూర్వికమైనది. పూర్వము పారసీకమునుండి ఢిల్లిగుండ హైదరాబాదునకువచ్చి పిఠాపుర సంస్థాన స్థాపకులతో నిచ్చటకువచ్చి నివసించెను. అటుల వచ్చిన మొదటి పురుషుండు 'మదీను కబీర్ షా' వీరి యాధ్మాత్మకశక్తులు ప్రజలు పరీక్షించి యెందఱో శిష్యులుగాం జేరిరి. అది మొదలు ఆంధ్రదేశమున వీరి పీఠము నెలకొల్పంబడినది. కాని మా పితామహులు 'క హ నేషా' గారు బాల్యముననే తమ పితరులను గోల్పోవుటచే మహాయోగియు నవతారియునగు శ్రీశ్రీ అఖల్ అలీషా గురుస్వాములవారి అండంజేరి తిరిగి బ్రహ్మవిద్య నభ్యసించి లోక సామాన్యమునకుం బ్రబోధించుట కారంభించెను. అది యీ కృతికర్తలగు మా తండ్రిగారినాటి కిశిష్యవర్గ మూఱువేల వఱకుం జేరినది. ఇందు బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యములును మహమ్మదీయులును పెక్కురు గలరు.

అందు పండితులు కవులు పెక్కుకృతులు రచించిరి. వాని వివరమిం దుదాహరించిన గ్రంథవిస్తరమని మానివేసితిని.

మఱియు మా తాతగారి శిష్యులును పశ్చిమగోదావరి భీమవరప్రాంత శృంగవృక్షపురవాసియు శ్రీయుత మాసాబత్తుల పద్మనాభముగారు గొప్ప మహాభక్త శిరోమణులు తపశ్శక్తిచే నీశ్వరునిం బ్రత్యక్షము చేసికొన్న జ్ఞాని సాధకులు చిరకాలమునుండి యీ ధర్మప్రచారమును గావించుచు మా తండ్రిగారికిం దోడైనటువలెనే నాకును శతవిధములందోడై నడుపుచున్న పరమ పూజ్యులు.

పిఠాపురం,
ది. 10-6-30

ఇట్లు,
ఉమర్ అలీషా.

ప్రార్థన

క. భగవంతుండ గుణుండును
సగుణుండును సకలరూప-సంధానుండున్
నిగమనుతుఁ డఖిల పాలకుఁ
డగు నీశ్వరు నే భజింతు- నతులిత-భక్తిన్.

క. హృదయాకాశములో హరి
యుదయించు తెఱంగు భక్తి-యోగంబని యిం
పొదవఁగ బోధించు మహ
మ్మదువారి సతంబు నేన- మస్తుతి సేతున్.

క. శ్రీకల్క్యవతారుడవై
ప్రాకటముగ లోకములను-బాలింపుమి యో
యేకాక్షరి యోంకారుఁడ
అఖిల లిషా ప్రభూత-హరిహర వినుతా.

క. సకలంబును సహజంబగు
వికలంబున విశ్వమంత-విపరీతలభై
యకలంక నీదు కళచే
ప్రకృతిగఁ గల్పించఁ బడియె-వరగురుదేవా.

క. నీ కీర్తనలను జపివిన
మాకీర్తి పిలంబమౌను-మఱి భజియింపన్
లోకభయంబు-లుపోవు గ
దా కల్క్యవతార వేష-యాఖిలలిషా.

కృతి.

మ. పరతత్త్వైక సుధాస్రవంతు లెదలన్
బాటించె స్వాత్ర్యంధా
సురకేదారములున్ ఫలింపఁగ ముము
క్షుల్ భక్తులర్థింప నా
వరయోగీంద్రుఁడె నాదుతండ్రి మొహియదీన్
బాద్షాగురు శ్రీసుధాం
ఘ్రి రజో లేశము కంకితంబిదియు భ
క్తిన్ మ్రొక్కి యీసాధనన్

చం. వనితలయందు మానికము
పావన సత్యపతివ్రతాశిరో
మణి సుగుణాలవాల బహు
మంజుల పుణ్య యశోవిశాల మ
జ్జనని సదాదయాజలధి
చానిబియాంబిక పాదధూళికిన్
మనపథ సాధనంబనెడు
గ్రంథమిదే కృతిగాఁగ నిచ్చెదన్.

పరతత్వకీర్తనములు

హయతీరాగము - ఆటతాళము

ఘనశక్తి యుక్తుఁడవు - నను బ్రోవుమీ పెద్ద
పనిగాదు భక్తుఁడను - గురురాయా ॥గురు॥
మును నీవిరాడ్రూప - మున జగముదయించె
గను నే నన్యుఁడనుగాను - గురురాయా ॥గురు॥ 1

క్రిందుమీదెఱుఁగని - కందూలతోఁగూడి
నిందాల పాలైతి - గురురాయా
అందమైన సదా - నందయోగమగ్న
మందుంచి నన్నేలూ - గురురాయా ॥గురు॥ 2

నాదమె నరుఁడు చి - త్సాధాన మెఱిఁగిన
వాదాము లడుగంటు - గురురాయా
మోదామతో బిందు - పాదామె కళ ప్రణవ
పాదోధి యెదఁజూపు - గురురాయా ॥గురు॥ 3

భుజములె నయనాము - లజునీదె యెఱుక నీ
సృజనయె వాక్కూలు - గురురాయా
నిజజీవ స్థానాము - నీది భావము నాది
భజియించు నను బ్రోవ - గురురాయా ॥గురు॥ 4

సాహస్రారము మించి - యూహించి చూచితే
దేహ మధ్యమునందు - ॥గురు॥

సోహంబనియెడు ఆత్మ మోహరహితమై సం
దేహము లడగించె - ॥గురు॥ 5

ఎందెందు వెదకిన - నందందె గలవని ని
న్నందా రందరు గాదె - గురురాయ ॥గురు॥
డెందంబులో జీవి - చందంబుగా వెల్గు
చుందువు రేపగలు - గురురాయా ॥గురు॥ 6

పదద్వంములు వాయా - పదమూలె ౨ తనువు
మొదటి ప్రణవము జూడ - గురురాయా
సదయ యాభై లలిషా సాబు మొహియుద్దీన్ బాష్య
ముదమారఁ బ్రోవుమీ గురురాయా ॥గురు॥ 7

క. సత్వము శాంతమును దయా
శుత్వము చిత్తమున నిల్పి • లోలత గుణ సం
గత్వము వదలి సతంబును
సాత్విక సదసద్వివేక • సంపదఁ గనుమా

జాలికాంభోజి - అటతాళము

తెలుసుకో వశమా - ఓమనసా నిను తెలుసుకో వశమా
చెలిమిఁగాఁ బలిమినిగా సులువునఁగాని ॥తెలు॥ 1

నేనై నిలిచినను - ఓంకారమెద
లోను విడిచినను - విలిపిమా
లోను దోఁచినను - శివ శూన్యయహ
తానె పల్కినను - నీమహిమలె
న్నేని నేర్చితేను మురయుచు మోహమునను
పరవశమాయె - మేను

మనవంటిని వినుమంటిని
కనుమంటిని చనువునగాని ॥తెలుసు॥ 2

ఏలా వెడగైతి - ఏకత్వమున
బేలానైపోతి - యెంతో విషయ
లోలాడనైతి - నీమోహాజా
లాళి పాలబడితి - ఏలితివా
మూలము మూల ప్రకృతి
కీలెఱిఁగితె నేను - నాలయమైతె నీవు
లీలలలోన రావు
లేకుంటివో - దాగుంటివో
కడనుంటివో - సుద్దులులేక ॥తెలుసు॥ 3

జాలి పడవేలా జన్మాదులు జరుపూట
వీలా నిను గాలించి గనుగొనుట
మేలా వలపధికమై
తాళాగా జాల - శరణంటిని ఎఱుకవునీవు
చాల మరులను బడితేల
జాలను నేలరాల - గొట్టకు వట్టి
కాల హతనమ్మితి - తల వంచితి గురి నుంచితి
చొఱువునగాని ॥తెలు॥ 4

జీవమె నీవు గావ - స్థిరమైతే భావము తెలువ
లేవ కల్పనచే దేవుఁడ వీవ
కేవ లమ్నృతం
బీవట మసలెదవ - శివుఁడంటె ఔనని పల్కి
నావు హరివయి నిల్చినావు - ముఖ్విధమూన
నీవు అవతరించి

నావు - ఆఖైలలీ అఖమల్ ఆలీ
మొహిదీన్ బాషాగ్యానుతునింక ॥తెలిసి॥ 5

క. నాదమూ నాదము నందున
భేదముగా మాయమాయ, బిందున బిందున్
సాధనము నెఱిఁగి విలుపము
భేదము లేకుండ నాత్మ, కృతకృత్యుడవై.

మధ్యమావతి రాగము - ఆటతాళము

వినరయ్యా వినరయ్యా - వినరయ్యా సఖులార
విన్నవించెద తత్వ విజ్ఞానము ॥విన॥ 1
తారక మెఱుఁగని - తపసు తామసమౌ నోం
కారమాత్మ తరచా తరమౌనటరా॥ 2
తనయాత్మ తన్మయమె - చిన్మయానందము
తనుగన్న నమనస్క - మదియేనురా ॥విన॥ 3
సత్యమందాసక్తే - స్వస్వరూపవ్యక్తి
వ్యత్యాసా మనిపీడ - నాఁడకురా ॥విన॥ 4
శాంత మత్యంత ది - గంత కీర్తి తేదా
శాంతిమతిని గనుటె - సారూప్యము ॥విన॥ 5
శిష్టచిత్తమె జ్ఞాన - సిద్ధి చిన్మయ శక్తి
దుష్టాపేక్షలకిఁక తా - వెందుండురా ॥విన॥ 6
ఎన్నెన్నొ విధముల - వెదకితి నీ తెరవు
నన్ను నేగనుట - గనరాదాయోగ ॥విన॥ 7
త్రిగుణాన్వి తాత్మత - త్వము మలినామై నల్పు
త్రిగుణ రహితాత్మ శు - ద్ధ తత్వమురా ॥విన॥ 8
సహజా మనస్క మా - ఖైలాలి గురుసేవ
మొహియదీన్ఖాషా - సా ధించేనురా ॥విన॥

క. మూలకమలమునఁ బుట్టియు
ఫాలమునన్ జేరి లోక • పాలము దిరుగున్
లీలను నాదము హంసగ
పాలము బద్దలగుటిదియ • పలికిరి ఋషులున్.

సావేరిరాగము - ఆటతాళము

సన్నుతించెదను నా గురుని నన్ను
మన్ననతో బ్రోవు మనుచు వేఁడితిని ॥సన్ను॥ 1

తన్నేడ సేయవద్దంటిన న్నా
పన్నాని దయఁజూడు - పన్నాగభరణా
పన్నుగ పాపహరణ - ఉన్మత్తదీన శరణా
ఖిన్నాని నన్నేలు కరుణ - ॥సన్ను॥ 2

నిన్ను నమ్మితి భ్రమ బాసితిని నన్ను
నిన్నాని దెలిసి నియమమ్ముచె గొలిచి
కన్నుల నడుమా నిలిచి
తెన్నిదియాని తెలిసి
నిన్నాశ్రయించితి వలసి గాన
విన్నాణమౌ మతిని గలిగి తలవంచి ॥సన్ను॥ 3

పొందితి రాజయోగంబు నందు
జెందిన సాంఖ్య తారక యమనస్కంబు
లందిన యా యోగంబు
నందలి యనురాగంబు
చందంబు నేనై కరంబు
బిందు నాదంబు కళజీవి నై యోకారంబు ॥సన్ను 4

అయమాత్మ బ్రహ్మమందురు దాని
మయ మాహమస్మి బ్రహ్మమనియు బల్కుదురా
త్రయభక్తు లెఱుఁగరా
త్రయ జ్ఞాన మెఱుఁగారు
త్రయగుణ్యరహిత మెఱుఁగారు ప్రజ ని
ష్ప్రయ గుణ్యపథవిచరితా మనుచు నేరు ॥సన్ను॥ 5
ఏక ప్రకాశ సర్వేశా సకల
లోక సహకార గురువా ఖైలలీషా
చేకొని మొహిదీన్ బాషా
సాకుము ధరవిశేషా
స్తోకైక జ్ఞానమనీషా ఎల్ల
శోకంబు లుడుపుము భక్తైకపోషా ॥సన్ను 6

క. త్రిగుణములు మూఁడు మూర్తులు
సగుణగుణం బీశ్వరుండు • నాత్మమయంబై
భగవంతుఁడనఁగ బరఁగెను
సుగుణంబే సూత్రధారి • చూడుము వత్సా !

క. శుద్ధాత్మ విష్ణురూపము
శుద్ధాత్మయె హంస తేజ • సూక్ష్మాణువులన్
విద్దారణయగు శ్రుతులను
శ్రద్ధాత్మన్ నిల్పిచూడ • సద్గుణతిలకా.

క. కమలంబు లాఱునొకటి
కమలాత్మం డాత్మనుండు • కనులయుగమునన్
యమున సరస్వతి గంగలు
సమమై ఘ్రాణంబునుండు • శ్వాసకుదరిగన్.

శ్రీరాగము - ఆదితాళము

నిను నమ్మినానురా - నను బ్రోవరాదా స్వామి
నిను నమ్మినానురా - వినుతదేవాదిదేవా
దీనుఁడాను గావరా - నిను॥ 1

రేచకపూరకముద్వయము
మోచనఁ జేఁతు నాము
లోచన మయములో జ్యోతి
సూచనా నీ వేనురా - నిను॥ 2

కుంభక స్థానమునందు
గుంభనంబైయున్న త్వత్సె
రంభ దీప్తిదీపించు చున్నది
సంభవం బెటుల నౌరా - నిను॥ 3

నాడు ఇడా పింగళ సుషుమ్నా
నాడులను నేనేగిచూడ
తారకము శోభిల్లుచున్నది
ఆ రహస్యము జెప్పి పోరా - నిను॥ 4

అలవిగాని నీనా మస్మరణ
తెలిసి నే భజియింప నేరా
లలితతత్వ మసి విచారము
దలఁప నేదో తెలిపి పోరా - నిను॥ 5

ఎంతవేఁడి నానుగాని
సుంతైన దయఁ జూడవేరా
అంతమతియే పొంతఁ బోవునా
చింతఁజేసి నిలుపవేరా - నిను॥ 6

పరమ శ్రీ యాఖైలలీ షా
గురుడు మొహియదీన్ బాష్య నేలు
తెలుగునను నా మాటలుగువిప్పి
తెలవుజూపు కృపను గనరా. 7

క. రూపంబును నామంబును
నేవున జిత్కళలతోడ, నేకంబైకల
బాపల స్థూలము సూక్ష్మము
జూపద నాఖైలలీ వి శుద్ధుడు దెలిపెన్.

క. నిగమము నాదబ్రహ్మం
బగు మనమే శుద్ధసత్వమై యున్న యెడన్
సుగుణ వచస్సులు సుస్వర
మగు రాగమె నాలదుండు నగు నిక్కముగన్.

క. రాజస తామస మణచియు
పూజితగతి భవము బాసి, పుణ్యాత్ముడనై
రాజిల్లవలయు లేనిచో
భ్రాజిత ప్రభువైననేమి, ఫలము లభించున్.

క. ఇది సత్యం బిది సత్యము
మదినెప్పు డసత్యపదము, మానుము తుద క
య్యదియే నీవాదని శ్రుతి
మొద లెఱింగించెను బ్రనబోధ, మున గనుమునఘా.

సావేరిరాగము – ఆదితాళము

ఏతపంబు చేయజాలను నే చేయజాలను
నాతరముగాదు మహిత శాస్త్రములను జదువను

ఏ తపంబు చేయఁజాల
పాతకముల బడయఁ బోల
ఖ్యాతికొఱకు ప్రాత నయయో
నీలి యొకటె నమ్మియుంటి ॥ఏ॥ 1

యోగ సాధనముల నేరనూ
సాధనము నేరనూ వేదాంతమందు
యాగ భోగ త్యాగ మెఱుఁగనూ
అగమైక ఖేచరి భూచరి
నాగమధ్య షణ్ముఖి శాంభవి
నాగముద్ర లై దుపట్టి
యోగి యోగి యఅవనైతి ॥ఏ॥ 2

నాదు బిందు కళల మధ్యము బిందు
కళల మధ్యము మూఁ దక్షరములా
మోదమొంద నిమిడె ప్రణవము
వేదహృదయ మెఱిఁగి తేని
వాదరహిత ప్రణవపదము
నాదమగుచు మ్రోయునవి నే
నాదరించి వినఁగ నైతి ॥ఏత॥ 3

తారకమును తఱచనైతిని నే తఱచ నైతిని
ఆ పరమ తత్వ
సారమేదో తెలియ నైతిని
ఊరకే వృధా పదాల
మేఱగాన లేక సతము
ఘోర విషయ వార్ధిమునిఁగి
దారెఱుంగలేక చెడితి ॥ఏత॥ 4

అఖిలలోకముల కధీశుఁడు ఆ లోకముల కధీశుఁడు
　　ఆ ఖైలలీ గురుఁ
డఖిల క్షేత్రములకు నాధుఁడు
సుఖము దుఃఖ జగంబునకు వి
ముఖుఁడు మొహియదీన్ బాషా
సఖులతోడను కలిసి మెలసి
అఖిల రూపును గంటిగాని ॥ఏత॥ 5

క. అహమస్మి బ్రహ్మమను మిా
మహామంత్రము లెన్నియైన • మదినెంచకుమీ
మహనీయులీ రహస్యము
సహజసమాధిని వంచించి • చనిరి యధేచ్ఛన్.

క. ఏ రెమునా నది జేరెడు
దారిని గాచినది మాయ • దాటుటకై బల్
ధీరత ద్యుతి వశమగు గం
భీరత యోగ్యతసమాధి • వృత్తులు వలయున్.

ముఖారిరాగము - ఆటతాళము

తపసు లేల జేసెదరు తత్వమును తలచి చూడరే
అపరమగు తా బ్రహ్మమేనని
యెపుడు తత్వం పదము లెఱుఁగక ॥తప॥ 1

అహ మనెడు రెం డక్షరంబులు
ఇహపరాల కా కరములై
సహజముగ నహమస్మి బ్రహ్మము
మహిత ధర్మమ్ము లరయ లేక ॥తప॥ 2

ఇచ్చుతో తత్వమసివాక్యము
ఉచ్చరించుచు ననిశము
అచ్చమగు లక్ష్యార్థసంపద
స్వచ్ఛ పదమున ముక్తిబడయక ॥తప॥ 3

ఈ రహస్య మెఱుంగఁజాలక
మేను ధీరులు నయ్యయో
ఏరి మాకిఁక దారి జూపే
వార లెవ్వారనుచు వేఁడితి ॥తప॥ 4

మహిత శ్రీయాఖైలలీ గురు
దహ రహంబు ప్రసన్నుఁడై
మొహియదీన్ బాషా కొసంగిన
సహజ జ్ఞానపదంబు; తెలియక ॥తప॥ 5

శ్రీరాగము - ఆటతాళము

విననేర రిదిగానరు తత్వం అసి
యననేమొ గమనించరు
విననేర రిదిగాన రనయ మింద్రియజాల
మున భ్రాంతులై విషయా
ర్జన మత బధిరులై ॥విన॥ 1

త్రయరామము లెఱుఁగరు తారకమధ్య
త్రయ రూపములఁ జూడరు
త్రయశక్తులకు సుతుఁడు
త్రయలోక జనకుఁడు
త్రయగుణాతీతుఁడు
త్రిపుటి నంటని యాత్మ ॥విన॥ 2

తద్రామ మ సి రామము త్వంపద రామ
మిది బ్రహ్మ వాక్యార్థము
సద్రూప మున జగము
చిద్రూప మున పరము
తద్రూప మేకమై
భద్రాత్మయగు జ్యోతి ॥విన॥ 3

ఎందాక బతిమాలుదు ప్రేమతో భక్తి
చందా మేమని దెల్పుదు
అందమైన బ్రహ్మ
నందము నమ్మనియాము
పొందవచ్చును పూలు
క్రిందేరు కొనురీతి ॥విన॥ 4

మది యీశ్వరస్థానము బ్రహ్మైవాహం
బదియా త్మకు రూపము
హృదయమందిది నిల్పి
అదె బ్రహ్మమని యెంచి
తుదకు మొహియదీన్ బాషా
పథగాములై దీని ॥విన॥ 5

క. భక్తికి మూలము నిజమగు
వ్యక్తియె వ్యక్తతను బొంది యవ్యక్తమునా
సక్తిని జెందక ధృఢమతి
వ్యక్తియె బ్రహ్మత్వమనుచు వీక్షించు మెదన్.

క. యోగములు సాధనంబులు
యాగము లధికంబు జేసి యలసిన ఫలమే
రాగ ద్వేషము లణఁచక
భోగ పరాయణత మాని, పొందుము పరమున్.

క. జాగ్రత్స్వప్న సుషుప్తు ల
వ్యగ్రతగని సాక్షిపగుచు, పరఁగుచు తన నా
సాగ్రమునందున దృష్టిని
సు గ్రత నిల్పుటె సమాధి, యూహించు నెడన్.

మారుతరాగము - అటతాళము

విను మహాశ్చర్య మిదియు వినిపింతు నకటా
తనువులో బ్రహ్మమట తా గాంచు టహహా ॥విను॥ 1

జన్మ మెత్తితి గాని జీవునకు సుఖ మెఱుఁగ
సన్మాన మెవ్వరికి సేయ లే నైతిన్
తన్మయంబేదో యా తత్వమేదొ తెలియ
దు న్మనియోగ మే లాగు సాధింతున్ ॥విను॥ 2

ధనధాన్యములు గూర్చి ధరగానకను తిరిగి
వినయ మేమియు లేక విఱ్ఱ వీగుచును
మనమునను తను గర్వమును నొంది మండిపడి
తనకన్న ఘనులెవ్వ రనుచు నే చచ్చున్ ॥విను॥ 3

అయ్యయో యీకాయ మంధకారము నొదిగి
శయ్యా సుమములపండి సౌఖ్యమొందుచును
వెయ్యి మాయలు బన్ని కయ్యంబు లనుబెంచి
ప్రయ్యలై తుదియముని ద్వారంబు జేరున్ ॥విను॥ 4

భాగ్యవంతుల మంచు భగవద్గృహంబుల
యోగ్యమని గట్టింతు రదియేమె వారు
భాగ్యహీనుల బుధుల పట్టెడన్నంబిడ ర
యోగ్యులా పాషాణముల కిడెదరేమో ॥విను॥ 5

సోహమంతఃకరణ మందున్న దేయాత్మ
దేహియంచును శ్రుతుల శ్రుతపర్చికొనుము
మోహరహితపదాన మొహియదీన్ బాష్యా సం
దేహములు ఆఖైలలీ గురుడు మాన్పె ॥విను॥ 6

ముఖారిరాగము - ఆదితాళము

ధరణి నరజన్మమేటికి దుర్లభ మయ్యెమయ్యో
పరమాశ్రమలోర్చు పెట్టులో
గురువా గురువా యని
మురయుచును నే
నఱచుచును వలదంచు వేఁడితి ॥ధర॥ 1

గురువృక్షణభంగుఁడాయెను
ఆమనస్కమందు
తరణి తుదమోద లాయెను
అరసి జూచిన నాత్మ నేనట
నిరుకు దెల్పగ
మొరలు బెట్టితి ॥ధర॥ 2

చెలిమి విలంబమాయెను అంత కంతాకు
తెలివి తేజమై నిలిచెను
వెలయు కన్నుల పాప వోయని
తలఁచి బిలిచిన పలుకవై తే ॥ధర॥ 3

వినుమీ తేజ స్వరూపము నాదాత్మైయుండు
కనుమీ సుషుమ్నా భావము
మునుపునీది య నాదిరూపము
జననమే యీ భేదమాయెను ॥ధర॥ 4

ఇలపై కలకాలమున్నా నిలిచినా దేహి
ఫలమా నీను గాన కున్నా
తెలివిలోపల తెలివి నీవని
తెలిసి తెలివై కలియకున్నా ॥ధర॥ 5

కలిమూక సహరించి ఫాతిమ సుతుఁడు
కలికపై యవతరించి
తెలిపె మొహియ దీన్ బాష్యా
కలివిగాని నివృత్తి మార్గము ॥ధర॥ 6

మాయతేజ ద్వయము
నోయగముగ నేక పరచి, చూడ సుషుమ్నా
తోయము చిన్మయ రూపము
కాయములో సూటిచూడ గలవు నిజముగన్.

కమలములు మూల గుహ్యము
లమలత నాభియును పక్ష, మరయఁగ కంఠ
క్రమమును భ్రూ మధ్యంబును
విమల సహస్రార మనఁగ, వెలయును గనుఁడీ.

మేనున నింద్రియములు పది
మానుగ వాయువులు ఐషయి, పంచక మెదయుఁ
పూనియు నిరువదినాలుగు
వానిలో జీవుండు క్షేత్ర, వాసిగ నుండున్.

సావేరిరాగము - ఆటతాళము

తమ్ముఁడా నీతగవుఁ దీర్చెదను
బౌరౌర ఓ నా
తమ్ముఁడా నీతగవు దీర్చెదను
తమ్ముఁడా నీతగవు దీర్చెద
నిమ్ముగా నాఖైల లీషుని
నమ్మి పద కంజ ద్వయం బది
సొమ్మనుచు జపియించుచును నే ॥తమ్మ॥ 1

వాఁడు వీఁడని వగచు చుండుదురు
కలిఁయుటకు తగువు
వీడఁజెప్పె సాక్షి లేఁదనుచు
వాఁడె యగుణుం డీశ్వరుండన
వీఁడె సగుణుఁడు జీవుఁడేయన
కూడు గుణ నిర్గుణము తగువా
నాఁడు తీరెను తానె సాక్ష్యము ॥తమ్మ॥ 2

తాను నేననె తత్వ భేదమును
తరచి తే తనలో
తాను నే నేకమై నిలుచును
మానుగా నవనీత ఘృతముల
గానఁ బడియెడు ద్వివిధ రుచిగతి
మెను నాత్మల కరయఁ గావలె
గాని తుదకవి యేకమౌగద ॥తమ్మ॥ 3

ఇట్టిదని యనరాని దోం పదము
ప్రణవ మది నిజము

ముట్టినది మూఁడేకమై గనుము
అట్టి నాదముతోను నరుఁడై
పుట్టి వేర్వేఱుగ ప్రపంచము
మట్టు పఱచియు మాయ యనునొక
గుట్టుపెట్టి నటించుచున్నది ॥తమ్మ॥ 4

విన్నవించితి వినర నాయన్న
ఆదరణ తోడుత
నిన్ను తఱచితె లేఁదు నీకన్న
పన్నగా తరచుటయె తగువది
మున్ను తగు పెద్దలు వచించిరి
సన్నుతించఁగ ప్రకృతి జీవుల
కున్నదిఁక రవ్వ పడనేల ॥తమ్మ॥ 5

వచ్చి పోయెడి జీవుఁ డీశ్వరుఁడు
కుంభకము నెఱిఁగితె
స్వచ్ఛమై కన్పడును నీశ్వరుఁడు
ముచ్చటగు రేచకము పూరక
మిచ్చతో నడిపించు వారికి
ద్రచ్చు చీఁకటి వెలుగు నెదలో
వచ్చు సర్వము విశదమౌను ॥తమ్మ 6

ఇచ్ఛ మాత్రుం డాత్మ తానసుచు
ఆగామి సంచిత
తుచ్ఛ ప్రారబ్ధములు గానసుచు
ఉచ్చరించుచు తాను వాఁడై
స్వేచ్ఛగా గనువాఁడు తానై

అప్పుడగు బ్రహ్మ స్వరూపము
చెప్పుకొనె మొహియద్దీన్ బాషా ॥తమ్మ॥ 7

క. విను జ్ఞానేంద్రియములు నై
దును కర్మేంద్రియము లయిదు, తోడ్పడఁగానీ
తనువు రథాకృతి నీవే
దిని సంచారంబు సేయు, దినమున్ జేయున్.

క. కరములు వాక్పాదంబులు
బరఁగంగా మూల గుహ్య, బహి రేంద్రియముల్
వరుసగ త్వక్చక్షులు ఘా
స్వర కరఘ్రాణ జిహ్వ, జ్ఞానేంద్రియముల్.

సావేరిరాగము - ఆటతాళము

శోధించినాను ఆత్మను నేను
శోధించి నాను
శోధించినాను నా ప్రజ్ఞాన బ్రహ్మను
సాధించితిని ప్రత్యగాత్మలోపలి జ్యోతి ॥శో॥ 1

పంచకోశముల కవ్వలనే చూపించు తత్వముల
గాంచి యాత్మకారా హంస స్వరూప మూ
ర్జించి యమనస్క సామ్రాజ్య ప్రపంచము ॥శో॥ 2

కోలా హాలముగనూ
సలిపితి శౌచ శీలాచారమునూ
స్థూల సూక్ష్మ కారణ స్థానములకాది
మూలమైన పరబ్రహ్మ స్వరూపము ॥శో॥ 3

నాదానందమును ఆకర్ణింప
నాదబిందులనూ
మోదముగా కళను జేర్చి వినుచుండఁగా
నాది యోంకార స మాధి ప్రత్యగాత్మ ॥శో॥ 4

నను జూడ జూడ మును స్నేహములు
మనమూన వీడ
అనునాయా మాయా విద్యలజీవేశ్వరులై తి
తనువైతి మనమైతి ఘనసత్ పరమాత్మనై ॥శో॥ 5

సహకారాకరుఁడు అఖైలలీషా
మహి ప్రభాకరుడు
మొహియదీన్ బాషా సమ్మోదమలరఁగఁగాచి
ఇహపరపదవూల నిచ్చెను అమరుగు ॥శో॥ 6

క. వ్యాన ప్రాణ సమాన య
పానోదానంబు లైదు, వాయువు లందున్
గానఁగ నయ్యేదు జీవుఁడె
నేనని వచియించు శుద్ధ, నిర్గుణవృత్తిన్.

క. కామ మను పశువుగావి హృద్
హోమమునన్ గాల్చకున్న, నుత్తవి మఖముల్
నీమములు మిగులఁ జేసిన
కామము రహితంబుఁగాదు, కఠినాత్మలకున్.

క. ఎవ్వని నిరసించుదు నెద
నొవ్వంగా నుతువ నలదు, నూల్కొని నరులం
దెవ్వియొ సుగుణము లుండును
దివ్వెకు వెలగుండురీతి, తెలియఁగ వశమే.

శ్రీరాగము - ఏకతాళము

యోగముద్ర విడుమీ నీలో
దాఁగిన హరిగనుమీ
బాగుగ శ్రీయాఖైల లిషాగురుఁ
డా గతి దెలుపు సుమీ ॥యో॥ 1

సత్తు చిత్తు ద్వయము చిన్మయ
చిత్త మీవు గనుము
అత్తరి చిణి చిణి ఘంటారవములు
ఉత్తవాను వినుము ॥యో॥ 2

చూడ చిత్రమైన మహిమా
జాడను దెల్పెద నా
ఈడా పింగళ నడుము సుషుమ్నా
నాడియె తాననుమా ॥యో॥ 3

నాదు బిందు కళలా నెమ్మది
పాడుకొనిన యవలా
నాదము నాలింపుము త్రికుటి
వాద మణచ యచట ॥యో॥ 4

ఆనందము నెదగనుమా తా నహ
మస్మి బ్రహ్మమనుమా
ఆనందో బ్రహ్మేతి వ్య జానాల్
అను శ్రుతి మఱువకుమా ॥యో॥ 5

త్వంపద లక్ష్యమును అఖై
లలి గురు బ్రహ్మమును
సొంపుగ మొహియదీన్ బాషా గని
సోహమందు వినెను ॥యో॥ 6

క. పాపము గానక మాయా
కూపమునన్ బడి వివేక • కుడ్య మెఱుఁగకన్
దీపుల డుచి మఱఁగియు కను
చూపే చరితార్థమంద్రుడు • క్షుద్రులు భ్రాంతిన్.

క. సాధన చతుష్టయము నా
మోదముగా నభ్యసించి • బోధాత్ముఁడవై
వేదాంత విధుల నేర్చి స
మాధిని గ్రహియించి సిద్ధి • బడయుము వేట్కన్.

క. తత్వ మసీ యని సన్నం
త్వంబునఁ దెలిసి బుధులు • గాంచిరి నిర్మో
హాత్వంబగు నపవర్గము
తత్వజ్ఞులు తరచినట్టి • తాత్పర్యమునన్.

పీల్వారాగము - ఆటతాళము

ఓఁకారమే జీవమనుచు నమ్మి
నాకారమునను వీక్షించు
ఏకమౌను నీలో ఆకారమును బొంది
ఆకంటి నడుమ నీ
వఖిలామైనిలిచెదవు ॥ఓం॥ 1

ఓంకారమునకు నాదామునకు భేద
మున్నా దేమిటో తెలియ వలయు
ఓంకార మిహమగను నాదాము నీవగును
శంకలెంచక తనుతాసాధించిజూచితె ॥ఓం॥ 2

తొలిజన్మ పదము లన్నిటిని తలంచి
తలంచి నే జాలి నొందితిని
ఇలకొన్ని జన్మములు ఈ జన్మమున జరిపి
తెలివిలోపల తెలిసై తేజాము కనుగొంటి ॥ఓం॥ 3

ఆది యనాది మర్మంబు తెలిసి
సాధించి గనుట ధర్మంబు
బిందు బీజము నందు నీవై నిలిచి నాద
మందు లగ్నంబై యా నందాము నొందెదవు ॥ఓం॥ 4

నేనై నను జూచు చుంటిని ఆఖై
లలి గురు నచట గంటిని
జ్ఞానసమాధి మొహియదీన్ బాష్యా సం
ధాన ధ్యాన మిదియె తర్కించి చూచితె ॥ఓం॥ 5

సావేరిరాగము - ఆటతాళము

గురునిఁ గోరవలెరా తత్వము
మఱుగును గనవలెరా
గురునిఁ గోరవలె మరుగును గనుటకు
దురిత భవంబుల దురీమి మనంబును ॥గురు॥ 1

చారుతరంబైన ఆత్మ
కారా కారామున
తారక సాంఖ్యము తరచి తరచి మది
సారె సారె కమ నస్కపదంబున ॥గురు॥ 2

నరజన్మంబెత్తి హరిని
నరయలేని తిత్తి

పుమిగు సుమీ భారత యితిహాసము
తెలిసిగి పఠియించిన నేమి ఫలంబగు ॥గురు॥ 3

ఆ౯ గుణము లణచి ప్రకృతిని
వేరుజేసి నిలిచి
తారక మందున తత్వము గనుకొని
నేరిచి యొకలో యొకకసు నిల్పియు ॥గురు॥ 4

తరముగాని తత్వం పదముల
నరయు మిట్లు సత్యం
బెఱిఁగిన వారికి నరకము లేదిక
పరబ్రహ్మమగు ప్రత్యగాత్ముఁడగు ॥గురు॥ 5

మహి యాఖైల లిషా కరుణతు
మొహియదీను బాషా
శిరమిడి వెరువక స్థిరమై పరమై
పరం జ్యోతియై పరఁగిన విధమిది ॥గురు॥ 6

మారుతరాగము - ఆదితాళము

నిన్ను నమ్మితి బ్రోవ రాదా నను బ్రోవరాదా
ఔర నాసామి జగదధిష్ఠాన
సన్నుతించెద నౌరా
మన్ననతో మనసా రామమంద నిశాము
నున్న సుమ శత సుప్రకాశ సౌరభకార ॥నిన్ను॥ 1
చేసిన నేరముతేమి వాసిగ నీకు
దోసిలొగ్గితి చూడ వదేమి
దాసూడ గద కరణ దలఁచి రక్షింపుము
ధాన మాన జ్ఞాన భావపూరిత మతిని ॥నిన్ను॥ 2

ఇతుము లొసఁగుట న్యాయమా కఠిన హృదయ
విడుము విడిమిది ప్రౌఢతనమా
వడిగట్టితివి నా పాపములా లాభమ మేటి
కడగండ్లఁ దప్పించి కడు సూఖ మిడుమింక ॥నిన్ను॥ 3

కొంచ మలసినది నా తనువు ఓ నికర హృదయా
మంచి మంచిదిర మన వినవు
కించలేదు పంచ సంచలం దుందీన
వంచన సేయకు వరము లొసఁగుధీర ॥నిన్ను॥ 4

సాక్షీ స్వరూపము నందె సూలము నిల్ప
సూక్ష్మకారణము లయమొందె
దీక్ష చేఁ జూడ బ్రహ్మత్వమీదియె నిన్ను
వీక్షించె మొహియదీన్ బాషా అఖైలలిషా ॥నిన్ను॥ 5

జంఝూటిరాగము - ఏకతాళము

శ్రీగురు ఓం, శ్రీగురు ఓం, సత్యము చిత్కళానిధే ॥శ్రీ॥
ధరణి చరాచర సూల సూక్ష్మ బం
ధుర శరీర శ్రీ ॥శ్రీ॥

అక్షయుఁ దవ్యయుఁ డతీతుండు బహు
నిక్షేపుఁడవు ॥శ్రీ॥
శిక్షమా ని రక్షణఁ జేయుటకు
దీక్ష వహింపుము ॥శ్రీ॥ 2
లక్ష్యభావ మీక్షించి నప్పుడు
సూక్ష్మ కరుండవు ॥శ్రీ॥
పక్ష్యమాన స్తోత్రములు జేసిన నొక
యక్షరము దొరకదు ॥శ్రీ॥ 3

ఈ క్షితి దయ నీక్షణ జేసి సు
భిక్ష మొసంగిన ॥శ్రీ॥
పక్షపాత మే టికి రక్షకుఁడవు
దాక్షిణ్య నిధీ ॥శ్రీ॥ 4

యక్ష కిన్నరులు నుతించిరి యే
కాక్షరి నీ వని ॥శ్రీ॥
కక్ష కలిగి కలిని సంహరించిన
సాక్షాత్కాలికము ॥శ్రీ॥ 5
త్రయవస్థల త్రిగుణంబుల

త్రయ మూర్తుల కతీతుఁడవు ॥శ్రీ॥
త్రయీ స్వరూపుఁడ త్రికూట నిలయుఁడ
త్రయంబ సుతుఁడవు ॥శ్రీ॥ 6

చిదా నందుఁడవు బుధానుమతుఁడవు
సదా శివుండవు ॥శ్రీ॥
ముదావహుండవు శ్రుతీ ప్రసిద్ధుఁడవు
హృదంత రాళుడవు ॥శ్రీ॥ 7

నవలేషములై యవని నవతరించిన
రవి తేజుఁడవు ॥శ్రీ॥
నవ బ్రహ్మ నవ సంస్కార నధీ
నవీనాధిపతీ ॥శ్రీ॥ 8
శరణు శరణు శ్రీ యాఖైలతీ గురు
చరణాబ్జములకు ॥శ్రీ॥
మురయుచు వేడెదు మొహియదీన్ బాష్యా
వరద భజించెద ॥శ్రీ॥ 9

ముఖారిరాగము - ఆదితాళము

జోహారు గురుని చరణంబులకు
నా చేతులార చేసిన పాపంబులు
నీహార లేశమై రహితంబౌ ॥జో॥
మోహ కామముల మరయక మనమున
దేహి ననుచు సద సద్వివేకముతో ॥జో॥ 1

సహకారం బొసంగు సాకారాత్మన్
సంశయ రహితంబై సహజా మనస్కమగు సకలంబున్
ఇహపర పేక్షల మతి బరిమార్చిన
అహమస్మి బ్రహ్మంబు నిజంబని ॥జో॥ 2

ఆధారంబైన ప్రణవార్థమును నేజెప్పెద నది మూ
లాధార కమలమున బుట్టాను
మోదముగా సహ స్రారము జేరియు
నాదమగును నది నేనని తెలిసియు ॥జో॥ 3

ఓనా రెండింట నుద్భవమాయెన్ పర అపరా ప్రకృతులు
నీనా నేనదియు నిదియనం బరగెన్
మానితముగ నాత్మా నాత్మలు గని
తా నిజమై తన్మయమై యహమై ॥జో॥ 4

శ్రీ యోమాశైల లీషా ప్రభువున్
నుతియించి తె సకలము
శ్రేయస్సై స్సిద్ధియగు కోరికలున్
హేయ ఉపాదేయములు గ్రహించియు
జ్ఞేయగముగ తత్వ మసి నేనని ॥జో॥

కన్నూలనడుమ తా చిన్మయుఁడై ఆఖైలలి గురుదెడలో
వెన్నేల బయల నాహో జ్యోతై
యున్న మహాతద్వార్థ మెఱిఁగియు
గన్న మొహియుద్దీన్ బాష్యావలె ॥కో॥

కమాచిరాగము - ఆదితాళము

నినునా గతియని నే ధ్యానించెద
నను రక్షించుము - నరనాధా ॥నిను॥
నిను నమ్మితి నమ్మితి బ్రోవుమునన్
గనుగొని విడువకు ప్రణవనాదా
మనమున ననిశము వినయముతో సతి
ఘనముగ వేఁడెద శ్రీనాధా ॥నిను॥ 1

సకలోప నిష త్సారము దెలిపియు
వికలతఁబావు వివేకముతో
అకలుషమగు లక్ష్యార్థము బ్రహ్మం
బిఁక త్వంపద ప్రత్యగాత్మయని ॥నిను॥ 2

పంచకోశముల నెంచి మించి యెది
రించి యవస్థా త్రయసాక్షి
సంచిత ప్రారబ్దముల కతీతమై
అంచిత యాత్మ ప్రకాశము ముందర ॥నిను॥ 3

ఆత్మాకారా కారిత్వముతన
స్వాత్మ ల యాంతక యోగమదే
ఆత్మా నాత్మ వి వేకం బిచ్చట
నగుపడు నాహం బ్రహ్మం బనుచును ॥నిను॥ 4

ప్రజ్ఞానం బ్రహ్మం బని సత్యము
ఆజ్ఞాపించెను శ్రుతులం దా
ప్రాజ్ఞయందె సమ చైతన్యం బను
విజ్ఞానమె నిర్వాణ పదంబని ॥నిను॥ 5

సోమ సూర్య వహ్ని మండలముల
నే మహనీయుఁడు వెలుఁగునో యత డే
భూమిని శ్రీ యా ఖైలలిషా గురుఁ
డా మొహియదీన్ బాషా ప్రభుఁడని ॥నను॥ 6

జాలికాంభోజిరాగము - ఆదితాళము

మాయా జాలములోను మఱుఁగై యున్నవాని
మహిమ దెలియనైతినే అమ్మయ్య 1
కన్నవా రిల్లాని మన్నానఁ జేసితి
ఎన్నాటి కరుగానుగా ॥అమ్మయ్య॥ 2
మాసములు పది రెండు మోసి గనీ పెంచినను
బాసి తత్తని తిడితీవి ॥అమ్మ॥ 3
బొమ్మ నిట్టాటలను బొమ్మ రిండ్లను బెట్టి
సొమ్ములనిడి చెప్పితి ॥అమ్మ॥ 4
ప్రకృతి సఖులను గూడి వికృతి జెందితిగాని
సుకృత మెఱుఁగ నైతినే ॥అమ్మ॥ 5
ప్రకృతి సఖులన శబ్ద స్పర్శాది పంచకమె
సుకృత మేనని యెఱు గూడే ॥అమ్మ॥ 6
ఆదినేను ఇదినీవు అని మోసబుచ్చిరి
అది యాది నేనైతిగా ॥అమ్మ॥ 7

సహజా ము నస్కాని సహ చర్యమునఁ జూడ
ఇహము పరమైతోఁ చెనే ॥అమ్మ॥ 8

సత్య మిదియని తెలిసి నిత్య ధ్యానము నిలిపి
ప్రత్యగాత్మయి యుంటినే ॥అమ్మ॥ 9

తానె తానను తత్వజ్ఞానము తెలియకను
పూని నోముల నోచితి ॥నమ్మ॥ 10

మహి నాఖైలలి గురుఁడు మొహియదీన్ బాష్యాను
మహిమ ప్రోచుట వింటినే ॥నమ్మ॥ 11

రాగము - ఏకతాళము

భావమె జ్యోతి భవ భయ హరణము
జీవము రామము జానకి కాయము

దేశము దేశము తిరుగుట యేలా
దేశకుని కృపన్ దేహియె దైవము 1

ఈ సంసారము కోసము ఘోరా
మోసము లేలా జేసునొ కుజనుల్ ॥భావ॥ 2

తను గనవేమీ మనసా ఘనమా
ఘనుఁ దను కొనినను చనవలె ఒక పరి ॥భావ॥ 3

వెరువక స్థిరమై పర బ్రహ్మమై
పరం జ్యోతియై పరంబు గనుమీా ॥భావ॥ 4

ధర నా ఖైలలి గురువరు నమ్రన
వర మొహియ్యదీన్ బాష్యా పద మిది ॥భావ॥ 5

శ్రీయుత మూసాబత్తుల పద్మనాభముగారి కీర్తన.

సావేరిరాగము - ఆటతాళము

గురుని దెలియని జన్మ మెందూకు
ఓ వెఱ్ఱి మనసా,
గోప్య మెఱుఁగని జ్ఞాన మెందూకు
గురుని దెలియని జన్మ మెందుకు
గోప్య మెఱుఁగని జ్ఞాన మెందుకు
హరిని దెలియని యాత్మ యెందుకు
నిరసనంబై నిష్ఫలంబౌ ॥గురు॥ 1

ఎన్ని జన్మము లెత్తితేనేమి గురువరుని పదములు
సన్నుతించని నరుని గతియేమి అన్నవినుతన్మయుడై తా
నున్న సకలము తానెతానై కన్నులారా జూడకున్నను
ఎన్ని సాధనములను జేసిన ॥గురు॥ 2

తాను తానై నిలిచి వెలిగెదవు తనలోని తత్వము
తరచి గన్నులగాంచి పలికెదవు
వూని సద్గురు పాద సేవను
మోహమున కడు జేయ నేర్చిన
జ్ఞాని మోక్షము బొందగలుగును
వానిదే జన్మంబు నిక్కము ॥గురు॥ 3

గురువరేణ్యుని కరుణతోడు తను
వీక్షించి యొసఁగిన
గూఢమంత్రమె ముక్తి నిచ్చును
హరిని గనియెడు దారి దొరకును

దురితములెె కడు జేయుచుండిన
దొరకుసే హరిమరుగు నరునగు ॥గురు॥ 4

నేను నేనని వాద మాడెదవు దేహంబు విడిచిన
నేను నేమైపోవు పెరుగావు గాన శ్రీయాజ్ఞైలలీగురు
ధ్యానమందున నిలిచి జీవ
జ్ఞాన మెఱిఁగిన పద్మనాభు ని
ధాన మిదె వేరేమి యున్నది ॥గురు॥ 5

మాసాబత్తుల పద్మనాభముగారి జనకులు సుబ్బదాసుగారి
కీర్తనలో నొకటి.

జీవుఁడే నీ హృదయమున గురు
దేవుఁడై యున్నాఁడు రా
భావమే నీ యోగ జనితము
నీవు నినుగని చూడరా ॥జీవు॥ 1

తరచి శాస్త్రము లెల్లఁజదివిన
తనను దెలియక కల్ల రా
మఱుగు దెలిసిన తాను నిజమై
మహిమ శాస్త్రము తానెరా ॥జీవు॥ 2

దేవభూములు గుహలు వెదకిన
దేవుఁ డొక్కఁడె చూడరా
కేవలము నీ మనసు ఒకమై
కినుక విడి గురుజేరరా ॥జీవు॥ 3

ముసిడికాయలో పురుగుచందము
పుడమి మాకలు వీఁడరా

అసి పదార్థము గురు పదాబ్జము
స్థిరముగా నది నిల్చురా ॥జీవు॥ 4

హరి నెఱుంగని జన్మ మెందుకు
నాత్మలో శోధించరా
హరియె గురుఁడె జగము లోపల
అలరుచుండెను చూడరా ॥జీవు॥ 5

సూటిగా నీ హృదయకోసము
మాటులోపలఁ జూడరా
కూటమై యున్నాఁడు సద్గురు
బాటగని విహరించరా ॥జీవు॥ 6

చూపు లోపల నేకరూపము
ప్రాపు గోరుచు నుండరా
ఆ పరబ్రహ్మ స్వరూపము
సైన తత్వము తానెరా ॥జీవు॥ 7

వరదుఁడై నా ఖైలలీగురు
చరణ సన్నిధిఁ జేరరా
పరమ నిలయుఁడు సుబ్బదాసుని
కరుణ నేలిన కర్తరా ॥జీవు॥ 8

తెలిపి ఉమరాలిషా కవి
తెలియఁ జెప్పెను తెలిసికొనుడి ॥ఎవ్వ॥

జీవుని కథనము

జీవుని కథనము జెప్పెద వినుము
ఈ విశ్వమును జేరఁగ వచ్చిన త్రోవ ॥జీ॥

1

ఆ విరాట్టురుండి ఆనాఁడు తెగిపోయి
అవిర్భవించి మర్త్యాకార మందఁగ
చావు పుట్టుక లనెడు ద్వైధీ
భావములఁ బడి జడుని కైవడి
కేవలాజ్ఞానాంధకారమె
తావలంబగు తనువు తానను ॥జీ॥

2

ఈ పంచభూతాల నిమిడిన విషయాల
ప్రాపుజేరి ప్రపంచములోపల
ఆపద లనుభవింపగను జనిమించి స
ద్రూపము చెడి యేదో రూపము గైకొని
కాపురము జేయుచును సతి సుత
రూప తాపత్రయసులను బడి
ఆ పరబ్రహ్మస్వరూప ము
హా పదార్థము మరచి తిరిగెను ॥జీ॥

3

శారీరకపు సౌరు కారణమగు తీరు
కోరి పుత్ర దారేషణావస్థల